# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 73 | గురువారం 13-03-2025 | పేజీలు : 12 | వెల-6


### జనసేన ఆవిర్భావ సభకు

## నామకరణం చేసిన పవన్...




**మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ**

**పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ**

**భారీ ఏర్పాట్లు చేస్తున్న జనసేన**

2లో

ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక,

## టీచర్లకు ఇక యాప్ ల భారం ఉండదు

**ఉపాధ్యాయులపై కేసుల ఎత్తివేతకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని వెల్లడి**

**12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారన్న లోకేశ్**

**జీవో 117 రద్దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టీకరణ**

**ఏప్రిల్ 24 తరువాత కొత్త ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలు**

2లో



## ఆ ప్రజాప్రతి 'నిధులకు చెక్'!



**గతంలో ఇష్టారీతిన నిధులను బొక్కేసిన వైనం**

**ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న సర్పంచ్‌ల అక్రమాలు**

**వారం వ్యవధిలో నలుగురి చెక్‌పవర్ తాత్కాలికంగా రద్దు**

**నాలుగు చోట్లా రూ.52.64 లక్షలు స్వాహా చేసినట్లు విచారణల్లో వెల్లడి**

**అనేక పంచాయతీలపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు**

జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు నిధులను బొక్కేశారు. నిబంధనలకు అనుగుణంగా పంచాయతీ తీర్మానాలు చేసి ఖర్చుచేయాల్సి ఉన్నా తమదే పెత్తనం అన్న రీతిలో వ్యవహరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలో 90శాతానికిపైగా పంచాయతీ పాలకవర్గాలు ఆ పార్టీ సానుభూతిపరుల చేతుల్లోకే వెళ్లాయి. అప్పటి నుంచి నేటి వరకూ పంచాయతీల్లో పనులు చేయకుండా చేసినట్లుగా తప్పుడు రికార్డులు సృష్టించి నిధులు స్వాహా చేశారు. ఆయా పంచాయతీల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని నాలుగు పంచాయతీల్లో అక్రమాలపై ఎక్కువగా ఫిర్యాదులు రావడంతో జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు ఆదేశాల మేరకు విచారణ చేయడంతో నిధులు నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసినట్లు తేలింది.

**నిబంధనలకు విరుద్ధంగా..**

నాలుగు పంచాయతీల్లో సుమారు రూ. 52. 64లక్షల నిధులను అక్రమంగా ఖర్చుచేయడంతో ఆయా సర్పంచ్‌ల చెక్‌పవర్‌ను తాత్కాలికంగా రద్దుచేస్తూ డీపీవో ఉత్తర్వులు జారీచేశారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలకు వచ్చే సాధారణ నిధులను కూడా ఇష్టారీతిన ఖర్చుచేశారు. ఏదైనా పంచాయతీల్లో పనులు చేయాలంటే పాలకవర్గ సమావేశంలో చర్చించి తీర్మానం చేయాలి. కానీ అందుకు భిన్నంగా ఆయా పంచాయతీల్లో నిధులను వాడేసుకున్నారు. సీఎస్‌పురం మండలం కోవిలంపాడు పంచాయతీలో రూ. 4. 80లక్షలు, హనుమంతునిపాడు మండలం లింగంగుంటలో రూ. 5. 14లక్షలు,

## బీఆర్ఎస్‌తో సత్సంబంధాలా!

**అలా ఉంటే మీపై పోటీ పెట్టకుండా ఉంటారా?**

**రాజకీయంగా ప్రత్యర్థులమనే భావన ఉండాల్సిందే**

**సభ జరిగినన్ని రోజులూ సభ్యులు హాజరుకావాల్సిందే**

**ప్రతిపక్షాన్ని తిట్లతో కాదు.. సబ్జెక్టుతో తిప్పికొట్టాలి**

**విపక్ష సభ్యుల గందరగోళంపై విప్‌లు స్పందించలేదేం?**

**ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి**

**ఇకపై అన్ని నియోజకవర్గాలకూ సమానంగా నిధులు**

**సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు**

**ఎమ్మెల్యే జయవీర్ మధ్యలో వెళ్లడంపై సీఎం అసహనం**

2లో



## చేసిందంతా విక్రాంత్‌రెడ్డే

కాకినాడ సీ పోర్టు 'డీల్'లో సూత్రధారి

సీ పోర్టు వ్యవహారాన్ని ఆది నుంచి అంతిమం వరకు విక్రాంత్‌రెడ్డే నడిపించారని కేవీ రావు మా కామన్ ఫ్రెండ్స్‌కు చెప్పారు. ఇదే విషయాన్ని సీఐడీకి వివరించాను. వైవీ సుబ్బారెడ్డి కుమారుడిగా విక్రాంత్‌రెడ్డి నాకు తెలుసు"

- విజయసాయిరెడ్డి

2లో



## రూల్స్ అంటే రూల్సే..

**పక్కా ప్రోటోకాల్ పాటించిన సీఎం చంద్రబాబు**

**సీఎం చంద్రబాబును కలవాలన్న అయ్యన్నపాత్రుడు**

**స్పీకర్ రాజ్యాంగపరంగా అత్యున్నత స్థాయిలో ఉంటారన్న చంద్రబాబు**

**తానే వెళ్లి స్పీకర్ ను కలుస్తానని వెల్లడి**

వివరాలు 2లో



### ఈ నెల 19న

## తెలంగాణ బడ్జెట్

**బీఏసీ సమావేశంలో నిర్ణయం**

**రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ**

**ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలు**



## మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ

**మారిషస్ లో ప్రధాని మోదీ పర్యటన**

**అత్యున్నత జాతీయ పురస్కారం అందించి**

**మోదీని గౌరవించిన మారిషస్ ప్రభుత్వం**

**ఇది 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమన్న మోదీ**

ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరిస్తున్నానని, మారిషస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మోదీ పేర్కొన్నారు. మారిషస్ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వకకృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది.



# ఆ ప్రజాప్రతి 'నిధులకు చెక్'!

కొండపి మండలం పెద్దకండ్లగుంటలో రూ.31.45 లక్షలు, పామూరు మండలం మోపాడు పంచాయతీలో రూ.11.27లక్షల నిధులు దుర్వినియోగమయ్యాయి.

**సమగ్ర విచారణకు ఆదేశం** నిధుల దుర్వినియోగం ఆరోపణలు నిజమని ప్రాథమికంగా వెల్లడవుతుండటంతో ఆయా పంచాయతీ సర్పంచ్‌ల చెక్‌పవర్‌ను తాత్కాలికంగా రద్దుచేశారు. అక్కడ ఈవోఆర్‌డీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాయింట్ సిగ్నేచర్‌తో అవసరమైతే పంచాయతీ నిధులు వినియోగించుకునే విధంగా జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీచేశారు. ఆయా పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇచ్చారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే సర్పంచ్‌లకు ఉద్వాసన పలికే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా జిల్లాలోని పలు పంచాయతీల్లో జరిగిన అక్రమాలపై నిత్యం జిల్లా అధికారులకు అర్జీలు అందుతునే ఉన్నాయి. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్‌సెల్‌లో కూడా పలు పంచాయతీల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే ఉంది. డీవోను ఆదేశించారు.

**సింగరాయకొండలోనూ అదే పరిస్థితి** సింగరాయకొండ గ్రామపంచాయతీలో గత రెండేళ్ల నుంచి సర్పంచ్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాటిపై విచారణ జరిపారు. నిధుల దుర్వినియోగం వాస్తవమే అని తేలింది. అయినా ప్రతిరోజు ఏదో ఒక ఆరోపణ పంచాయతీపై వస్తూనే ఉంది. ఇటీవల ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఇంటి పన్నులు వసూలు చేయిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయంలో పంచాయతీలకు నిధులు అంతంతమాత్రంగానే రాగా వచ్చిన వాటిని కూడా ఆ పార్టీ సానుభూతిపరులు అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని బొక్కేశారనే విమర్శలున్నాయి.

ఆయా పంచాయతీల్లో జరిగిన అవినీతి, అక్రమాలను వెలికితీసి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ పంచాయతీల ప్రజానీకం కోరుతున్నారు. పామూరు మండలం మోపాడు పంచాయతీకి చెందిన రూ.2.82లక్షలను సర్పంచ్ దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. పంచాయతీ కార్యదర్శి సంతకాలు లేకుండానే మోటార్ల మరమ్మతులు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసినట్లు చూపి ఆ మొత్తాన్ని సర్పంచ్ స్వాహా చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. అలాగే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద చేపట్టిన పనులకు సంబంధించిన రూ.9లక్షల బిల్లులను కూడా వైసీపీ హయాంలో వచ్చాయి.

వాటిని పనులు చేసిన దేవరపు మాల్యాద్రికి చెల్లించకుండా అక్రమంగా డ్రా చేసుకున్నట్లు సర్పంచ్‌పై ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేప?థ్యంలో విచారణ చేసి చెక్‌పవర్‌ను రద్దుచేశారు. హనుమంతునిపాడు మండలం లింగంగుట్ల గ్రామ సర్పంచ్ రూ.5లక్షల మేర నిధులు దుర్వినియోగం చేసినట్లు అభియోగాలు వచ్చాయి. గత వైసీపీ ప్రభుత్వంలో పనులు చేయకుండానే నిధులు గోల్‌మాల్ చేశారని ఆ గ్రామానికి చెందిన వారు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన అధికారులు సర్పంచ్ చెక్‌పవర్ రద్దు చేశారు. సమగ్ర విచారణకు ఎంపీ

# టీచర్లకు ఇక యాప్ ల భారం ఉండదు

రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలపై శాసనమండలిలో నేడు స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇకపై ఏపీలో టీచర్లకు యాప్ ల భారం ఉండదని స్పష్టం చేశారు. ఉధ్యాయులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్లక్ష్యం చేసిందని, దాని ఫలితంగానే విద్యార్థులు నైపుణ్యాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించి, రాబోయే నాలుగేళ్లలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనికి ప్రధాన కారణం జీవో 117 అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ జీవో కారణంగానే అనేక పాఠశాలలు మూతపడ్డాయని, సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం రికార్డులను తారుమారు చేసిందని, డ్రాప్ బాక్స్ వ్యవస్థ ద్వారా లక్షల మంది విద్యార్థుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. దీనివల్ల డ్రాపౌట్ రేటు 12.5%కి పెరిగిందని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, నోట్ బుక్స్, చిక్కీలు, గుడ్లు వంటి వాటిపై గత ప్రభుత్వం నాయకుల ఫోటోలు వేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందిస్తున్నామని, వాటిపై ఎలాంటి రాజకీయ రంగులు, నాయకుల ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల పుస్తకాల బరువు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెమిస్టర్ విధానంలో మొదటి సెమిస్టర్ కు రెండు పుస్తకాలు, రెండో సెమిస్టర్ కు రెండు పుస్తకాలు చొప్పున అందిస్తామని తెలిపారు. సీబీఎస్‌ఈ విధానాన్ని అమలు చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. టోఫెల్ విధానం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ఐబీ స్కూల్స్ కోసం గత ప్రభుత్వం రూ.5 కోట్లు వృథా చేసిందని ఆరోపించారు. ఉన్నత విద్యారంగంలోనూ సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లోకేశ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,282 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే రిక్రూట్ మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు ఒక యూనిఫైడ్ చట్టం తీసుకువస్తామని, తద్వారా వాటి కార్యకలాపాల్లో మరింత పారదర్శకత ఉంటుందని చెప్పారు. నూతన విద్యా విధానంలో భాగంగా డీప్ టెక్ యూనివర్సిటీ, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చివరగా, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు.

# బీఆర్‌ఎస్‌తో సత్సంబంధాలా!

"కొంతమంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీతో సత్సంబంధాలు కలిగి ఉండాలనుకుంటున్నట్లు నాకు సమాచారం వస్తోంది. అలా ఉంటే వచ్చే ఎన్నికల్లో మీపై ఆ పార్టీ పోటీ పెట్టదని అనుకుంటున్నారా? అలా ఉండడం వల్ల తాత్కాలికంగా ఇబ్బంది ఉండకపోవచ్చేమో గానీ.. భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అది మీ గెలుపోటములపైనా ప్రభావం చూపుతుంది" అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీతో రాజకీయంగా ప్రత్యర్థులమనే భావనతో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు తమ వ్యవహారశైలి మార్చుకోవాలంటూ సున్నితంగా హెచ్చరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహాలు, వ్యవహరించాల్సిన తీరుపై చర్చించేందుకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్-1లో మంత్రులు, ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సభ్యులు అంశాల వారీగా, విభాగాల వారీగా సబ్జెక్టుపై పట్టు సాధించాలని, లేదంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలకు దీటుగా సమాధానాలు చెప్పాలంటే కచ్చితంగా అన్ని సబ్జెక్టులపై పట్టుండాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇప్పుడు ప్రవేశపెట్టేది పూర్తిస్థాయి బడ్జెట్ అని, ఈ దృష్ట్యా ఈ సమావేశాలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు.

**సభ్యులు వందశాతం హాజరుకావాల్సిందే..** 15 నెలల కాలంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించేందుకు ఈ సమావేశాల్లో అవకాశం దక్కిందని సీఎం రేవంత్ అన్నారు. సభ్యులంతా సభ జరిగినన్ని రోజులు వందశాతం హాజరు కావాల్సిందేనని చెప్పారు. సభ జరిగేదే ఏడాదిలో 20-25 రోజులని, అందులోనూ 3-4 గంటలపాటే సభ ఉంటుందని పేర్కొన్నారు. ఆ సమయం కూడా కేటాయించలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా.. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు ఎంపీల హాజరుపై సోనియాగాంధీ ప్రత్యేకంగా దృష్టి సారిస్తారనే విషయాన్ని సీఎం ప్రస్తావించారు. ఇక్కడ కూడా అసెంబ్లీ సమావేశాలు జరిగినన్ని రోజులు విప్‌లు సభ్యుల హాజరును పరిశీలించాలని సూచించారు. సభలో సభ్యులంతా సమన్వయంతో వ్యవహరించాలని, ప్రతిపక్షాల విమర్శలను దీటుగా ఎదుర్కోవాలని అన్నారు. ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తాయని, అధికార పార్టీ సభ్యులుగా సంయమనం పాటించాలని అన్నారు. అయితే అవసరమైనప్పుడు మాత్రం బలమైన కౌంటర్లు ఇవ్వాలన్నారు. సభలో బడ్జెట్‌తోపాటు అప్పులపై శ్వేతపత్రం పెట్టే అంశంపై ఆలోచిస్తున్నామని సీఎం తెలిపారు. గవర్నర్ ప్రసంగం అనంతరం బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం చేస్తున్న సమయంలో విప్‌లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల్లో చాలా మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నందున.. శాసనసభలో వ్యవహరించాల్సిన తీరుపై వారు సీనియర్లతో చర్చించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆరు నుంచి పది మంది ఎమ్మెల్యేలు బృందంగా ఏర్పాటు కావాలని, వారికి ఆసక్తి ఉన్న అంశాలపై బృందంలో చర్చించాలని అన్నారు. అవసరమైతే సంబంధిత శాఖల మంత్రులు, అధికారులతోనూ చర్చించి సమాచారం పొందాలన్నారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలకు తిట్లతో కాకుండా సబ్జెక్టుతో సమాధానాలు చెప్పాలన్నారు. సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండాలని, ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం నిర్దేశించారు. ప్రధానంగా రాజీవ్ యువ వికాసం పథకం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. సీఎం, మంత్రులతోపాటు ఎమ్మెల్యేలపైనా విమర్శలు, ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని బలంగా తిప్పికొట్టాలన్నారు. తమకు సంబం?ధం లేదన్నట్టు ఉంటే అదే సమస్య ఆ తరువాత మిగిలిన వారికి కూడా ఎదురవుతుందని హెచ్చరించారు. మంత్రుల నియోజకవర్గాలకే నిధులు అధికంగా వెళ్తున్నాయనే విషయాన్ని పలువురు సభ్యులు లేవనెత్తగా.. ఈ బడ్జెట్ తరువాత అందరికీ సమానంగా కేటాయింపులు ఉంటాయన్నారు.

**సాగర్ ఎమ్మెల్యేపై సీఎం సీరియస్..** సీఎల్పీ సమావేశంలో సీఎం మాట్లాడుతున్న సమయంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ ఫోన్ చూస్తూ కూర్చోవడం, కొద్దిసేపటికి ఫోన్ పట్టుకుని బయటకు వెళ్లడంతో రేవంత్‌రెడ్డి ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "సభలో సభ్యుల హాజరు గురించి నేను మాట్లాడుతుండగానే అలా బయటకు వెళ్తే అర్థమేంటి? సీఎల్పీ సమావేశంలోనే కూర్చునే ఓపిక లేకపోతే ఎలా? క్రమశిక్షణతో మెలిగితేనే భవిష్యత్తు బాగుంటుంది" అని సీఎం అన్నట్లు సమాచారం. ఎమ్మెల్యేగా మొదటిసారి గెలవడం కంటే రెండోసారి గెలవడమే నాయకుడి పనితీరుకు నిదర్శనమని, అందుకే ఎమ్మెల్యేలంతా అప్రమత్తంగా నడచుకోవాలని అన్నారు. ఇక త్వరలో జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహించనున్నట్టు సీఎం చెప్పారు. ఎమ్మెల్యేలు, జిల్లాల ప్రతినిధుతో ప్రత్యేకంగా భేటీ కానున్నట్టు పేర్కొన్నారు. అందరితో కలిసి భోజనం చేస్తూ.. వ్యవస్థాగత అంశాలపై లోతుగా చర్చిస్తానన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పట్ల సీరియస్‌గా వ్యవహరించాలని, పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధిపైనా సమీక్షలు ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా నుంచి కొంతమంది గల్ఫ్‌తో పాటు ఇతర దేశాలకు వెళ్లారని, వారికి బ్యాంకుల్లో ఉన్న రుణాలు మాఫీ కాలేదని సీఎం దృష్టికి తెచ్చారు. దీంతో సమస్యను పరిష్కరించాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సీఎం సూచించారు.

## ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్

ఈ నెల 19వ తేదీన తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. ఈ నెల 14వ తేదీన హెూలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవును ప్రకటించారు. ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు వివిధ పద్దులపై చర్చ చేపట్టనున్నారు.

## ఈ ముఖ్యమంత్రికి మానవత్వం ఉందా... ఇంతకింత శాస్తి జరుగుతుంది: కల్వకుంట్ల కవిత

స్టేచర్ అని విర్రవీగితే స్ట్రెచర్ పైకి చేర్చారన్న రేవంత్ రెడ్డి

ఇంకా మారకపోతే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు

ఇటువంటి మాటలను తెలంగాణ సమాజం గమనిస్తోందన్న కవిత తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఉద్యమ నేత, ప్రజా నాయకుడు, గౌరవనీయులు అయిన కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆక్షేపణీయం అని కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. మానవత్వంలేని ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని కవిత హితవు పలికారు. ఇటువంటి దుశ్చర్యను తెలంగాణ సమాజం గమనిస్తోందని, సమయం వచ్చినప్పుడు మీకు ఇంతకింత శాస్తి జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వీడియోను కూడా కవిత పంచుకున్నారు.

స్టేచర్ ఉందని విర్రవీగితే మిమ్మల్ని స్ట్రెచర్ మీదికి చేర్చారు... మీరు ఇంకా మార్చుకోకపోతే మార్చురీకి పోతారు అంటూ రేవంత్ రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే కేటీఆర్ కూడా స్పందించారు.



## జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.

## చేసిందంతా విక్రాంత్‌రెడ్డే

కాకినాడ సీ పోర్టు ప్రైవేటు లిమిటెడ్ 'వ్యవహారం'లో వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డే సూత్రధారని మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. కేవీ రావు, అరబిందో కంపెనీ శరత్‌చంద్రారెడ్డి షేర్ల 'డీల్'లో విక్రాంత్‌రెడ్డి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించారన్నారు. బుధవారం విజయవాడ కానూరులోని ప్రాంతీయ సీఐడీ కార్యాలయంలో అధికారులు ఆయనను విచారించారు. సుమారు మూడు గంటల పాటు విచారణ సాగింది. అనంతరం బయటకు వచ్చిన విజయసాయి మీడియాతో మాట్లాడారు. సీ పోర్టు వాటాలు లాక్కోవడంలో ఆది నుంచి చివరి వరకు తన ప్రమేయం లేదని స్పష్టంగా చెబుతున్నానన్నారు. కేవీ రావు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సీఐడీ అధికారులు విచారించారని తెలిపారు. "కేవీ రావు తెలుసా? అని అధికారులు ప్రశ్నించారు. ఆయనతో ముఖ పరిచయం ఉంది తప్ప, ఎలాంటి సామాజిక, రాజకీయ, ఆర్థిక సంబంధాలు లేవని అధికారులకు స్పష్టం చేశాను. అరబిందో కంపెనీ నుంచి సుమారుగా రూ.500 కోట్ల బదిలీ జరిగిన విషయంపై ప్రశ్నించారు. దాని గురించి ఎవరూ నాకు చెప్పలేదని, తెలియదని సమాధానం ఇచ్చాను. నా కుమార్తెను అరబిందోకు చెందిన కుటుంబంలో ఇచ్చానని, ఆ కంపెనీకి సంబంధించిన ఆర్థిక, వ్యాపార వ్యవహారాల్లో నేను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని తెలిపాను. విక్రాంత్‌రెడ్డి తెలుసా అని అధికారులు అడిగారు. వైవీ సుబ్బారెడ్డి కుమారుడిగా నాకు తెలుసునని చెప్పాను. సీ పోర్టు వ్యవహారాల్లో జరిగిన లావాదేవీలు నేను, విక్రాంత్‌రెడ్డి కలిసి చేశామా? అని అధికారులు ప్రశ్నించారు. ఈ విషయంలో నా ప్రమేయం ఏమాత్రం లేదని చెప్పాను. ఆరోపణలు వచ్చిన కేసులో నా పేరు ఎందుకు చేర్చారని కొంతమంది కామన్ స్నేహితుల ద్వారా అడిగించాను. ఒక అధికారి ఆదేశాలతో నా పేరు చేర్చానని కేవీ రావు కామన్ స్నేహితుడికి చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి, కేవీ రావు అత్యంత ఆప్త మిత్రులని సీఐడీకి వివరించాను. విక్రాంత్‌రెడ్డిని కేవీ రావుకు నేను పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సుబ్బారెడ్డి ఎప్పుడు కాలిఫోర్నియాకు వెళ్లినా కేవీ రావుకు చెందిన రాజభవనంలో నివసిస్తారు. సీ పోర్టు వ్యవహారాన్ని ఆది నుంచి అంతిమం వరకు విక్రాంత్‌రెడ్డి నడిపించారని కేవీ రావు కామన్ స్నేహితులకు చెప్పారు. ఇదే విషయాన్ని సీఐడీకి వివరించాను" అని వెల్లడించారు.

**ఆ విషయం ధనుంజయరెడ్డి చెప్పారు** "ఆడిట్ నివేదికలకు సంబంధించి శ్రీధర్ అండ్ సంతానం కంపెనీ నా పేరు చెబుతోందని సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నా పేరు చెప్పిన శ్రీధర్ అండ్ సంతానం కంపెనీ వేంకటేశ్వరస్వామి సాక్షిగా చెప్పాలని జవాబు ఇచ్చాను. వాళ్లు ఎవరో నాకు తెలియదని చెప్పాను. మనోహర్ చౌదరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టడ్ అకౌంటెంట్స్‌కు అధ్యక్షుడన్న విషయం తెలుసునని సమాధానం చెప్పాను. ముంబైకి చెందిన కంపెనీ ఏమాత్రం తెలియదని వివరించాను. ఆడిట్ కోసం శ్రీధర్ అండ్ సంతానం ఆడిట్ కంపెనీని ధనుంజయరెడ్డి ద్వారా నేనే సిఫార్సు చేయించానని అధికారులు అడిగారు. శ్రీధర్ అండ్ సంతానం కంపెనీని అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్న కరికాల వలవన్ తీసుకొచ్చారని ధనుంజయరెడ్డి చెప్పారని అధికారులకు తెలియజేశాను. ఇందులో ధనుంజయరెడ్డికి సంబంధం లేదు. కరికాల వలవన్ తమిళుడు కాబట్టి, తమిళనాడుకు చెందిన కంపెనీని ఆయన అపాయింట్ చేశారని తెలిసింది. ఇదే విషయాన్ని అధికారులకు చెప్పాను. ఉత్తరాంధ్రలో లేటరైట్ గనుల్లో వేల కోట్ల రూపాయలను విక్రాంత్‌రెడ్డితో కలిసి ఆర్జించానని అధికారులు అడిగారు. విక్రాంత్‌రెడ్డి కోట్లాది రూపాయలు ఆర్జించారో లేదో నాకు తెలియదని, నేను ఉత్తరాంధ్రలో ప్రజాదర్బార్ నిర్వహించినప్పుడు విక్రాంత్‌రెడ్డికి చెందిన మైనింగ్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పించాలని కొందరు వినతి పత్రాలు ఇచ్చారన్న విషయాన్ని అధికారులకు వివరించాను" అని విజయసాయి తెలిపారు.

**జగన్ పాత్ర గురించి ప్రశ్నించారు** ఈడీ పది కేసులతో పాటు సీబీఐ 11 కేసుల్లో అప్పటి జేడీ లక్ష్మీనారాయణ తనను ఏ2గా పెట్టారు కాబట్టి కాకినాడ సీ పోర్టు కేసులోను ఏ2గా చేర్చారని విజయసాయి అన్నారు. తనకు ఏ2ను స్థిరం చేశారని వ్యాఖ్యానించారు. ఎక్కడ ఏ కేసు నమోదు చేసినా తనను ఏ2గా చేశారన్నారు. కాకినాడ సీ పోర్టు కేసు నమోదు చేసే సమయానికి తాను ఇంకా ఎంపీ పదవికి, పార్టీకి రాజీనామా చేయలేదని తెలిపారు. పార్లమెంటు వెలుపల మీడియాతో ఈ కేసుపై మాట్లాడానన్నారు. అప్పటికి తనకు పూర్తి వివరాలు తెలియవన్నారు. ఇప్పుడు ఈ కేసుపై ఎవరెవరు ఏం చేశారు? ఎలా చేశారన్న దానిపై పూర్తి అవగాహన వచ్చిందన్నారు. కాకినాడ సీ పోర్టు వ్యవహారంలో జగన్ లబ్ధిదారుడని, ఆయనను పక్కకు తప్పించడానికి తాను, విక్రాంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నామని సీఐడీ అధికారులు ప్రశ్నించారని తెలిపారు. ఆ విషయాలు ఏవీ తనకు తెలియవని చెప్పానన్నారు. ఈ కేసులో ఉన్న శరత్‌చంద్రారెడ్డి తన అల్లుడికి సోదరుడు కాబట్టి తాను చెప్పిన విషయాన్ని నమ్మకపోవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశానన్నారు. తన అల్లుడికి సంబంధించిన వ్యాపార వ్యవహారాల్లో తాను ఏనాడూ జోక్యం చేసుకోలేదని చెప్పారు. తనకు కుటుంబ సంబంధాలు ముఖ్యమని, వ్యాపార సంబంధాలు ముఖ్యం కాదని వ్యాఖ్యానించారు. ఆ కంపెనీలో ఒక్క ఉద్యోగమూ తాను అడగలేదన్నారు. జగన్‌కు ఈ డీల్‌లో సంబంధం ఉందా అని అ?ధికారులు అడగ్గా, ఆయనకు సంబంధం లేదని చెప్పానని వివరించారు.

**ఫిర్యాదులో రాజకీయ కుట్ర** కాకినాడ సీ పోర్టుకు సంబంధించి కేవీ రావు దురుద్దేశపూర్వకంగా ఫిర్యాదుచేశారని విజయసాయి వ్యాఖ్యానించారు. ఈ ఫిర్యాదులో రాజకీయకుట్ర దాగి ఉందన్నారు. ఈ విషయాన్ని ఇంతకుముందు చెప్పానని, ఎప్పుడూ చెబుతానని అన్నారు. తనపై ఫిర్యాదును ఎవరు డ్రాఫ్ట్ చేశారన్న విషయం ఓ అధికారికి, కేవీ రావుకు తెలుసన్నారు. తనకు రక్షణ అవసరం కాబట్టి ఆ అధికారి ఎవరన్నది బహిరంగంగా చెప్పలేనన్నారు. కేసు ఇక్కడితో ఆగినా, ఆగకపోయినా తనకు వచ్చే నష్టమేమీ లేదన్నారు. కేవీ రావు తనతో మాట్లాడినట్టు, కేవీ రావుతో తాను మాట్లాడినట్టు కాల్ రికార్డ్స్ ద్వారా నిరూపించాలని సవాల్ విసిరారు. ప్రజాదర్బారు నిర్వహించినప్పుడు ఉద్యోగాల కోసం వినతి పత్రాలు ఇచ్చినప్పుడు ఫోన్ చేసేవాడినని, ఎవరి నుంచి ఎలాంటి ప్రతిఫలం ఆశించలేదని, ఆశించేవాడిని కాదని అన్నారు.

## రూల్స్ అంటే రూల్సే.



ఏపీ అసెంబ్లీలో నేడు ఆసక్తికర సన్నివేశం ఆవిష్కృతమైంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ప్రోటోకాల్ పట్ల చంద్రబాబు ఎంత నిబద్ధతతో ఉంటారో నిరూపితమైంది. అసలు ఏం జరిగిందంటే... ఇవాళ అసెంబ్లీ ప్రాంగణంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు... అసెంబ్లీ స్పీకర్ రాజ్యాంగపరంగా ముఖ్యమంత్రి కంటే అత్యున్నత స్థాయిలో ఉంటారు... కాబట్టి నేనే స్వయంగా స్పీకర్ ఛాంబర్ కు వెళ్లి కలుస్తాను అని అధికారులకు బదులిచ్చారు. అనడమే కాదు... స్వయంగా వెళ్లి స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసి ఆయన హెూదాకు తగిన గౌరవం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న అయ్యన్నపాత్రుడు ఆశ్చర్యపోయారు.

# ఆంధ్రప్రదేశ్ లోనే మొదటిసారిగా ఎక్కువగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వచ్చింది మన మంత్రాలయం నియోజకవర్గానికే

## మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారు.

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి ఒకేసారి 28 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల రూపలో 17,22,920 రూపాయల పంపిణి చేసిన టీడీపీ ఇంచార్జ్ గారు. భాదితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారు. రాష్ట్ర చరిత్ర లోనే ఒకే ఒక్క మన మంత్రాలయం నియోజకవర్గానికి 28 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత 17,22,920/- రూపాయల విలువగల చెక్కులను పంపిణీ సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఇంచార్జ్ గారు పేర్కొన్నారు. బుదువారం స్థానిక ఇంచార్జ్ గారి కార్యాలయలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి నాయకులు నరవ రమాకాంత్ రెడ్డి గారు, చూడి ఉలిగయ్య గారు,ఎన్. రఘునాథ్ రెడ్డి గారు, ఎన్. రామకృష్ణ రెడ్డి గారు,పల్లెపాడు రామిరెడ్డి గారు, బసలదొడ్డి ఈరన్న గారు, టిప్పు సుల్తాన్ గారు, జ్ఞానేష్ గారు,అడివప్ప గౌడ్ గారు, వెంకటపతి రాజు గారు,చింతలగేని నర్సి రెడ్డి గారు,కురువ మల్లికార్జున, కుంబులూరు క్యాంపు పెద్దన్న, నల్లమల విజయ్,రాజానందన్, మరియు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారుల వివరాలు**

1. టి.శంకర్ రెడ్డి %=ం%:-38,317 నాగలాపురం గ్రామం, మంత్రాలయం నందవరం
2. ఉలవ హనుమంతు - %=ం%.42,746- గవిగట్టు గ్రామం,పెద్దకడుబుర్
3. కురువ జ్యోతి - %=ం%.19250 - ముచ్చిగిరి గ్రామం. పెద్దకడుబుర్
4. బోయ మానప్ప - %=ం%.62,472 - నౌలెకల్లు. పెద్దకడుబుర్
5. బూరుల ఖాజాభి - ర్స్. 23400 - కుంటానుహల్ గ్రామం,కౌతాళం
6. భీమ్ సింగ్ - %=ం%38541 - మాధవరం. మంత్రాలయం
7. సాలి తాయన్న - %=ం%.20,000 - పెద్దకడుబురు 8. వంశీ కృష్ణ -49492 కల్లూదేవకుంట గ్రామం, మంత్రాలయం
9. నాగరాజు - %=ం%.60,000 - గవిగట్టు. పెద్దకడుబురు
10 . బి. నర్సన్న - %=ం%.23920. - కల్లుకుంట పెద్దకడుబుర్
11. బాబు వలి - %=ం%.1,21,329 - బధినేహాల్. కౌతాళం
12 . %+%. హనుమంతు - %=ం%.69,262 - కల్లూదేవాకుంట. మంత్రాలయం
13. దుద్ది వీరేంద్ర - %=ం%.1,33,494 - సాతనూరు. కోసిగి
14 . కె. రాఘమ్మా - %=ం%.50,028 - సాతనూరు. కోసిగి
15 . %+%. అనంత లక్ష్మి 30,000- పెద్దకడుబుర్.
16 . పింజారి షేక్షవలి - %=ం%.32,255 - బధినేహాల్. కౌతాళం.



17 . పైగేరి ఈరన్న - %=ం%.83,865 -సాతనూరు. కోసిగి
18 . ఉప్పర లక్షిదేవి - %=ం%.25,166 - సద్దలగుడ్డం. కోసిగి
19 .%ఎ%. రామాంజినేయులు - %=ం%.19,883 - పెద్దాకాదుబురు
20. నాగప్ప %=ా%.55800. పెద్దకడుబురు.
21. స్వప్న %=ం%. 52,712- కల్లుకుంట. పెద్దకడుబుర్
22. భీమారెడ్డి %=ం%. 88590- మాధవరం మంత్రాలయం.
23. దాసరి నారాయణ %=ం%. 37100-మాధవరం మంత్రాలయం.
24. %వీ%. శాంతమూర్తి స్వామి %=ం%. 2,00,398-పెద్దకడుబురు
25. గురెప్ప ధనప్ప %=ం%. 66,586-కాత్రికి. కౌతాళం
26. పాలకప్ప బజారి %=ం%. 1,51,158- చిన్నతుంబలం. పెద్దకడుబుర్.
27. రసూల్ భీ %=ం%. 36,500-మంత్రాలయం టౌన్
28. కురువ లక్ష్మి %=ం%. 90,656-చిర్ధనకల్లు. కోసిగి

మొత్తం: 17,22,920.00 రూపాయలు

# మాతృమూర్తిబిఋణం.



మంత్రాలయం మార్చి12 పల్లె వెలుగు (ప్రతినిధి) ఆదిశంకరాచార్యులవారు సన్యాసాశ్రమం స్వీకరించి తన ఆప్తులందరినీ త్యజించి వేళ్ళే ముందు తల్లి ఆర్యాంబ చాలా బాధ పడింది. శంకరా, నువ్వు నాకు ఏకైక పుత్రుడువి కదా! నన్ను వదలి వెళ్ళి పోతున్నావు, ఆఖరి క్షణాల్లో నాకని ఎవరున్నారు? నాకు దిక్కెవరు అని దీనంగా ప్రశ్నించింది. అమ్మా! ఏసమయమైనా సరే, నీవు తల్చుకుంటే చాలు నీ ముందు వుంటాను. అన్నాడు శంకరుడు. భగవత్పాదులు శంకరాచార్యులవారి తల్లికి మరణకాలం సమీపించింది. మూసిన కళ్ళు తెరవలేదు. నేను తలచిన వెంటనే వస్తానన్నాడే శంకరుడు అని మనసులోనే తలుచుకుంటూ వున్నది ఆర్యాంబ.తల్లి తలచుకుంటు ఉందన్న విషయం ఆదిశంకరులుగ్రహించారు. వెంటనే శ్రీకృష్ణుని ధ్యానించారు. శ్రీకృష్ణుడు ఏం కావాలని అడిగాడు. కురుపితామహుడు భీష్మాచార్యునికి మోక్షం ఇచ్చినట్లుగా నామాతృ మూర్తికి మోక్షం ప్రసాదించ మని వేడుకున్నారు శంకరాచార్యులవారు. అర్యాంబ , తలుచుకుంటే శంకరుడు వస్తానన్నాడే అని తపిస్తున్నప్పుడు అక్కడికి ఎవరో వస్తున్న అలికిడయింది. కళ్ళు కూడా తెరవలేని స్థితిలో వున్న ఆర్యాంబ చటుక్కున లేచి శంకరా! అంటూ అక్కడికి వచ్చిన ఒక పసిబాలుని, గట్టిగా హృదయానికి హత్తుకుంది. బాలుని ఒంటి నిండా ఆభరణాలను గమనించిన ఆర్యాంబ, శంకరుడు సన్యాసి కదా. ఈ ఆభరణాలు ఎలావచ్చాయని అనుకున్నది. బరువెక్కిన కనురెప్పలను మెల్లిగా తెరచి చూసింది ఆర్యాంబ. అక్కడ తను అను నిత్యం పూజించే గురువాయూరు శ్రీకృష్ణుడు సాక్షాత్కరించి నిలచివుండడం గమనించింది.గురువాయూరుఅప్పని చూసిన ఆర్యాంబ మహదానందంతో నోరుతెరిచి, నీనామ జపం చేసే శక్తి కూడా లేని యీ దీనురాలి ఆఖరి క్షణాలలో నను చూసేందుకు వచ్చావా? కృష్ణా అని మెల్లిగా గద్గద కంఠంతో పలికింది. శ్రీకృష్ణుడు వెంటనే నీ పుత్రుని ఆదేశం. రాకుండా వుండ గలనా ? అమ్మను చూడకుండా వుండగలనా అని చిరునవ్వులు చిందిస్తూ అన్నాడు. అదే సమయానికి శంకరాచార్యులవారు కూడా అక్కడికి వచ్చారు.ఉప్పొంగిన ఆనందంతో ఆమాతృమూర్తి శంకరునితో నాయనా ! నా భాగ్యమేమని చెప్పను? నిన్ను పుత్రునిగా పొంది నేను తరించాను. సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడినే నా ముందు నిలబెట్టావుకదా, శంకరా! అని కన్నీళ్ళు కార్చింది గోపాలుని నేను నిలబెట్టడం ఏమిటి? నేను జన్మించినది మొదలు నీవు నాకోసం పడ్డ శ్రమకు , కష్టాలకు బదులుగా నేనేమీ చేయలేకపోయాను. సాక్షాత్తు భగవంతుడే మానవరూపంలో పుట్టినా మాతృ ప్రేమకు సాటిగా , ఎంతటి సేవచేసినా కన్నతల్లి ఋణం అణువంతైనా తీరదు.నేనైనా అంతే. నేను చేయగలిగినది అంతా నీ దివ్య చరణాలకు హృదయ పూర్వకమైన సాష్టాంగ ప్రమాణం ఒక్కటే అని మాతృదేవత పాదాల ముందు మోకరిల్లారు ఆదిశంకరాచార్యులవారు.

# లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు బందోబస్తును పర్యవేక్షించిన అడిషనల్ ఎస్పీ ఎన్ యుగంధర్ బాబు



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 12 పల్లె వెలుగు అహోబిలంలో భద్రత చర్యలను స్వయంగా పరిశీలించిన అడిషనల్ ఎస్పీ యన్ యుగంధర్ బాబు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 15వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుచున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం సందర్భంగా ప్రజలు ఎక్కువగా తరలివచ్చి కళ్యాణాన్ని వీక్షించడం జరుగుతుంది. కావున నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్ .యుగంధర్ బాబు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి లతో కలిసి స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలను ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించడం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవానికి ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు రానున్న సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. మోటార్ బైకులు, ఆటోలు, కార్లు మొదలగు వాహనాల కొరకు ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎగువ మరియు దిగువ అహోబిలం టెంపుల్ క్యూలైన్లు, కళ్యాణోత్సవం జరుగు ప్రదేశంలోని విఐపి గ్యాలరీలు మరియు జనరల్ గ్యాలరీలు, ఎంట్రీ మరియు ఎగ్జిట్ లను వాహనాల పార్కింగ్ మొదలగు ప్రదేశాలను అడిషనల్ ఎస్పీ స్వయంగా పర్యటించి భద్రతా చర్యలను పరిశీలించడం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవానికి ఎలాంటి అంతరాయం లేకుండా మరియు



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మీకు అప్పగించిన ప్రదేశాలలో విధులు నిర్వహిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఊరు - మన గుడి ఆధ్వర్యంలో ఫ్రీగా 400 విద్యార్థులకు చావా సినిమా.

### ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి నివాళులు అర్పించిన మన ఊరు - మనబడి సంస్థ.



బేతంచెర్ల మార్చి 12 పల్లె వెలుగు జై శ్రీరామ్ జై శివాజీ జై జై శివాజీ అంటూ లిబేతంచెర్ల పట్టణం నందు బుధవారం 12-03-2025, ఉదయం 8:00 గంటలకు మన ఊరు మన గుడి వారి ఆధ్వర్యంలో సుమారు 400 మంది స్కూల్ విద్యార్థులకు శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ ఛావా సినిమా ఉచితంగా చూపించడం జరిగింది.పూర్వం మొఘల్ సామ్రాజ్యంలో వీర శివాజీ మరణాంతరం, ఔరంగజేబు పాలనలో శంభాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం చేసిన త్యాగాలను,చేసిన యుద్ధాలను, స్వరాజ్యం కోసం ప్రాణాల నైనా అర్పించి దేశం కోసం,ధర్మం కోసం ఎలా పాటుపడాలో, నేటి తరం పిల్లలకు తెలియ ప్రచారమ్ ఉద్దేశంతో మన ఊరు మన గుడి సంస్థ వారు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. కావున మిగతా స్కూల్ యాజమాన్యులు వారి వారివిద్యార్థిని, విద్యార్థులకు ఇటువంటి దేశభక్తి సినిమా చూపి వారిలో,చిన్నతనంలోనే దేశభక్తి పెంపొందించవలసిన మనవిచేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మన ఊరు మన గుడి సంస్థవారిని బేతంచర్ల ప్రముఖులు అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.



# ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన హామీల కోసం నిరుద్యోగ సదస్సు ను జయప్రదం చేయండి.

(ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 12) ఈనెల 14 న కడప లోని యూటీఎఫ్ భవన్ నందు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సు కి జిల్లా లోని నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సత్యనారాయణ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు రాహుల్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రొద్దుటూరు లోని స్థానిక సిపిఎం కార్యాలయం నందు సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. కానీ గడిచిన ఇన్ని నెలలు అవుతున్న నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏది అమలుకు నోచుకోలేదన్నారు. అది మెగా డీఎస్సీ గాని,కడప ఉక్కు పరిశ్రమ గాని, ప్రభుత్వ రంగ సంస్థలో ఖాళీలు భర్తీ గాని, వాలంటీర్లకు ఇచ్చిన వాగ్దానం గాని,నిరుద్యోగ భృతి గాని ఏవి అమలకు శ్రీకారం చుట్టలేదు అన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తె దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన చేస్తానని హామీ ఇచ్చి ఆ హామీ నేటికీ అమలు కాలేదు అన్నారు. మేకిన్ ఇండియా,మేడిన్ ఇండియా పేరుతో ప్రచారం తప్ప ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లు కంపెనులు అయిన అదానీ,అంబానీలకు తాకట్టు పెడుతూ ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారు అన్నారు.అలాగే విభజన హామీ అయిన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కు



కూడా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కు ముందుకు అడుగులు వేయడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో హామీలు ఇచ్చి కడప ఉక్కును విస్మరించిందని అన్నారు.అందుకు నిదర్శనమే కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లలో కడప ఉక్కు కు నిధులు కేటాయించలేదు అన్నారు.అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని హామీ ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం వాటి అమలుకు శ్రీకారం చుట్టలేదు అన్నారు.రాష్ట్రంలో డిఎస్సీ పై ప్రభుత్వం మొదటి సంతకం చేసింది గాని ఇంతవరకు పరీక్షకు తేదీలు ప్రకటించలేదన్నారు. కానిస్టేబుల్ మెయిన్స్ కూడా నిర్వహించడంలో తాత్సారం చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలో ఖాళీగా వున్న 2 లక్షల 30 వేల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని అది అమలు కా అన్నారు.వీటి సమస్యల పై నిరుద్యోగుల ఈనెల 14న కడపలో యుటిఎఫ్ భవన్ నందు సదస్సు నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ సిపిఎం నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి క్షేత్రాన్ని పరిశీలించిన వైసిపి నాయకులు

పల్లె వెలుగు పత్రిక మార్చి :12 అవధూత కాశినాయన క్షేత్రాన్ని సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ లు ఆశ్రమ వసతి గృహాలు , క్షౌరశాల, మరుగుదొడ్లను పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్ , కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లోరెన్స్ ఆసుపత్రిని తనిఖీలు

ప్రొద్దుటూరు పల్లె వెలుగు పత్రిక మార్చి 12 ప్రొద్దుటూరు పట్టణంలోని విజయనగరం వీధిలో ఉన్న ఫ్లోరెన్స్ ఆసుపత్రిని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. సోమవారం కడప కలెక్టరేట్లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఓ మహిళ ఆసుపత్రిపై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేశారు. జనరల్ మెడిసిన్కు అనుమతులు ఇస్తే ఆపరేషన్లు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అనంతరం రికార్డుల తనిఖీలు చేసి నివేదిక ఉన్నతాధికారులకు ఇస్తామని అధికారులు తెలిపారు.




# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు పత్రిక మార్చి 12 ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని శివదర్శనా నంద స్పిరిచ్యువల్ ట్రస్టు నిర్వాహకులు శివదర్శనానంద సరస్వతి మాతాజీ పేర్కొన్నారు. ప్రొద్దుటూరు స్థానిక రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివ మహాపురాణంపై ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమం నిర్వహించారు. రవీంద్ర హైస్కూల్ వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకర్ రెడ్డి, ఆలయ ఈఓ శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మన్ మార్తల రాజా రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



## విద్యా శాఖ తో కలెక్టర్ సమీక్ష

అనంతపూర్ (అర్బన్) మార్చ్ 12పల్లె వెలుగు నాణ్యమైన విద్య, మంచి సౌకర్యాలు కల్పించేలా విద్యాశాఖ అనుబంధ శాఖల అధికారులతో కలిసి కృషి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దిశ నిర్దేశం చేశారు. మంగళవారం అనంతపురం జిల్లా కార్యాలయంలో విద్యాశాఖ అధికారు ల తో కలెక్టర్ మాట్లాడారు. జీవో నెంబర్ 117 తో గతం లో 3,4,5తరగతులను హైస్కూల్ లో కలపడం జరిగింది. అని బేసిక్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. మూడు కిలోమీటర్లు హై స్కూల్ లేని చోట తగు ఏర్పాటు చేసి, రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు.



పల్లె వెలుగు

గురువారం 13-03-2025

# ఈ పంట నమోదుపై అభ్యంతరాలు తెలపండి..

### నేల ఆరోగ్యం కాపాడుకోవాలి.. ఏడి ఏఓ ..

**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం బోయరేవుల వెలుగోడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమనికి ఆత్మకూరు ఏడి ఆంజనేయ, నంద్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. రబి 2024 పంట నమోదు వివరాలు ముసాయిది జాబితా సామాజిక తనిఖీ కొరకు అన్ని రైతు సేవ కేంద్రాల్లో ప్రచురించారని,ఈ పంట నమోదుపై ఏమైనా అభ్యంతరాలు ఉన్న రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తమ వివరాలను సరిచూసుకోవాలని ఏడి కోరారు. ఏఓ పవన్ కుమార్ మాట్లాడుతూ పంట నమోదులో తప్పుల సవరణ ఈ నెల 21 లోగా చేసుకోవాలని,వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మండలంలో వరి పంట చిరుపొట్ట దశలో ఉన్నందున ఎకరానికి ఒక బస్తా పొటాశ్ ఎరువు వేసుకోవాలని నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఏవో హేమలత రైతులకు తెలిపారు. భూసార పరీక్ష చేయించుకుని సేంద్రీయ కర్బనము మరియు పోషకాలను పెంచడానికి జీలుగా పిల్లి పెసర వంటి పచ్చరెడ్డి ఎరువులు వేసుకోవాలని వారు సూచించారు. గ్రామాలలో పశు గణన మరియు గాలికుంట టీకాలు వేస్తున్నందున రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువర్తక శాఖ అధికారి గోవింద నాయక్ తెలిపారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మిశ్రమ పంటలు సాగు చేయాలని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని రైతులకు ఏవో సూచించారు. ఈ కార్యక్రమంలో



వారితో పాటు వెటర్నరీ డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి అర్పత్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృష్ణ స్వామి భాష పలువురు రైతులు పాల్గొన్నారు

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సదరం షెడ్యూల్ ప్రతి బుధవారం, గురువారం, శుక్రవారం లోఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల వెరిఫికేషన్

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు




**కర్నూలు పల్లె వెలుగు.** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల షెడ్యూల్ ఎన్టీఆర్ భరోసా రీ వెరిఫికేషన్ పెన్షన్ స్కీమ్-వికలాంగుల పెన్షన్‌ల వెరిఫికేషన్ కు సంబంధించిన సదరం క్యాంపుకు వచ్చే ఆర్తో, ఇఎన్టి, సైకియాట్రి, కేసుల నుంచి వచ్చే పేషెంట్ల సోమవారం మరియు మంగళవారాల్లో %ఘ్రా%లు అధికంగా ఉన్నందున ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రతి బుధవారం, గురువారం, శుక్రవారం లోఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల కొరకు వచ్చే ప్రజలు వారి వెంట వారికి సంబంధించిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు సదరం సంబంధించిన సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని అన్నారు.

## వైసీపీ గతంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి ఇప్పుడు వారే ధర్నాలు చేస్తున్నారు

**రాయచోటి పల్లె వెలుగు పత్రిక మార్చి 12** ఫీజు పోరు అని పేరు పెట్టి.. యువత పోరుగా మార్చారు ఏ అంశంపై పోరాడుతున్నారో వైసీపీకే స్పష్టత లేదు ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు. రాయచోటి.

(12-03-2025) మీడియా సమావేశం లో ఐటీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు మాట్లాడుతూ.... విద్యార్థులకు వేలకోట్లు ఫీజులు బకాయిలు పెట్టి, తన కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన జగన్.. నేడు ఫీజులు చెల్లించాలంటూ ధర్నాకు పిలుపు ఇవ్వడం, ధర్నాలు చేయడం జగన్ వితండవాదానికి నిదర్శనం అని అన్నారు. వైసీపీనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి.. ఇప్పుడు వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటు. వైసీపీ ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించక పోగా, కూటమి ప్రభుత్వం ఫీజులు నేరుగా కాలేజిలకే చెల్లించింది. అది చూసి ఓర్వలేని వైసీపీ మొదట ఫీజు పోరు అని పేరు పెట్టి, యువత పోరుగా పేరు మార్చడం హాస్యాస్పదంగా ఉంది. బయట ప్రజలు నవ్వుకుంటున్నారు అనే విషయాన్ని వైసీపీ గ్రహించక పోవడం హాస్యాస్పదంగా




ఉంది. ఏ విషయంపై పోరాడుతున్నారో వైసీపీకి స్పష్టత లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వారే పెట్టి.. వారే ధర్నాలు చేస్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.4,271 కోట్లు వారే పెట్టి, వారే ధర్నా చేస్తారు. కరెంట్ ఛార్జీలు వారే పెంచి వారే ధర్నా చేస్తారు. ఎందుకు ఫీజు రీయింబర్స్ మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టారో సమాధానం చెప్పాలి. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు విద్యార్థులను గాలికి వదిలేసి ఇప్పుడు ఏ రకంగా వారి గురించి మాట్లాడతారు. గతంలో వైసీపీ గుడ్లుకు రూ.200 కోట్లు, చిక్కీలకు రూ.60 కోట్లు, ఆయా , నైట్ వాచ్ మ్యాన్ జీతాలు రూ.65.21 కోట్లు, క్లీనింగ్ మెటీరియల్స్ రూ.22.69 కోట్లు, అడిషనల్ మెనూ రూ.3.90కోట్లు, విద్యా దీవెన రూ.2,832 కోట్లు, వసతి దీవెన రూ.989 కోట్లు, పీజీ విద్యార్థులకు రూ.450 కోట్లు బకాయిలు పెట్టారు. గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో రూ.788 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించదని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు గతంలో వైసీపీ వారే పెట్టి ఇప్పుడు మళ్ళీ వారే ధర్నాలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా పరీక్షలు రాస్తున్న సమయంలో ఫీజు పోరు అంటూ ఆందోళనలు ఏంటి అని దుయ్యబట్టారు.

# కిడ్నీలను కాపాడుకుందాం

### అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం

### డా. కె. అనంత రావు



**కర్నూలు పల్లె వెలుగు..** కిడ్నీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు రెండు సాధారణ పరీక్షలు ఉంటాయి ు మూత్ర పరీక్ష మరియు సీరమ్ క్రియాటినిన్ కొలత. 40 ఏళ్లు పైబడినవారు, కుటుంబంలో కిడ్నీ వ్యాధి చరిత్ర ఉన్నవారు, మధుమేహం, రక్తపోటు లేదా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు సంవత్సరానికి ఒక్కసారి ఈ పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి (సికెడి) ప్రపంచవ్యాప్తంగా 85 కోట్ల మందిని ప్రభావితం చేస్తోంది. ప్రతి సంవత్సరం దాదాపు 30 లక్షల మంది ఈ వ్యాధితో మృతి చెందుతున్నారు.భారతదేశంలో సుమారు 78 లక్షల మంది సికెడితో బాధపడుతున్నారు, వారిలో ప్రతి సంవత్సరం 1.5 లక్షల మంది మరణిస్తున్నారు. గత 10 సంవత్సరాల్లో సికెడి వల్ల మరణాల శాతం 1.9% నుండి 3% కు పెరిగింది. ఈ మరణాల్లో అధిక శాతం రీనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ అందుబాటులో లేకపోవడం వల్లనే జరుగుతోంది. సికెడి ప్రగతిని తగ్గించేందుకు కొత్త మందులు అందుబాటులోకి వచ్చాయి. ఆరోగ్య సంరక్షణ నిపుణులు సికెడి మందుల గురించి అవగాహన కలిగి ఉండటం, ప్రజల్లో కిడ్నీ వ్యాధులపై అవగాహన పెంచడం, చికిత్స కోసం సరైన సౌకర్యాలు కల్పించడం మరియు ఎక్కువ మంది నెఫ్రాలజిస్టులు అందుబాటులో ఉండటం అత్యవసరం.

ముదిరిన దశలో కిడ్నీ వ్యాధికి రెండు ప్రధాన చికిత్సా మార్గాలు ఉన్నాయి ు డయాలిసిస్ మరియు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్. వీటిలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అత్యుత్తమంగా పరిగణించబడుతుంది, ఇది డయాలిసిస్‌తో పోలిస్తే జీవన నాణ్యతను మెరుగుపరిచే అవకాశం ఉంది.

**సికెడి నియంత్రణ కోసం ముఖ్యమైన చిట్కాలు:**

- రక్తపోటును 130/80 %ఎఎంన్ర్త% కంటే తక్కువగా ఉంచుకోవడం
- హెచ్ బి ఏ 1సి స్థాయిని 7% లోపుగా ఉంచుకోవడం
- జీవనశైలిలో మార్పులు ు పొగ త్రాగడం, మద్యం సేవించడం మానుకోవడం
- బరువు తగ్గించడం
- ప్రోటీన్ తీసుకునే పరిమాణాన్ని తగ్గించడం, ముఖ్యంగా మాంసాహారం పరిమితం చేయడం -మధుమేహం, రక్తపోటు ఉన్నవారు మందులు వాడటం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించుకోవడం - యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించేందుకు ప్రత్యేక మందులను వాడడం -సోడియం బైకార్బోనేట్ అనే మందులు ఉపయోగించడం

గ్రామీణ ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిని పెంచే ప్రధాన కారణాల్లో ఒకటి ు నొప్పి మందులు, ఆయుర్వేదం, హోమియోపతి, యునాని వంటి ప్రత్యామ్నాయ ఔషధాల అధిక వినియోగం. కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఈ ఔషధాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోవద్దు. ఆరోగ్య విధానాల్లో మార్పులు అవసరం: - ఆరోగ్య సంరక్షణ నిపుణులు మరియు ప్రజలకు కిడ్నీ వ్యాధి గురించి అవగాహన కల్పించాలి

- ప్రారంభ దశలోనే కిడ్నీ వ్యాధిని గుర్తించేందుకు పరీక్షలను తప్పనిసరి చేయాలి
- అధిక నాణ్యత గల కిడ్నీ సంరక్షణ సౌకర్యాలు అందుబాటులోకి తేవాలి
- సికెడి ప్రగతిని నియంత్రించే మందులపై అవగాహన కల్పించాలి

కిమ్స్ హాస్పిటల్, కర్నూలు లో అన్ని రకాల నెఫ్రాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయి:

హేమోడయాలిసిస్, పెరిటోనియల్ డయాలిసిస్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, సిఆర్‌ఆర్ టి (కంటిన్యూస్ రీనల్ రీప్లేస్మెంట్ థెరఫీ మీ ఆరోగ్యం, మీ బాధ్యత! మీ కిడ్నీలు బాగున్నాయా? త్వరగా పరీక్షించుకోండి ు కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## మహిళా సంఘాల సభ్యులతో ఎం ఎస్ ఎమ్ ఈ ల ఏర్పాటుకు డీపీఆర్ లు రూపొందించాలి



### ప్రభుత్వ సేవలకు సంబంధించి లబ్దిదారుల్లో సంతృప్తి ఉండాలి

### స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** .మహిళా సంఘాల సభ్యులతో ఎం ఎస్ ఎమ్ ఈ ల ఏర్పాటుకు డీపీఆర్ లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని శాఖల అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు..ఆయా శాఖల సమీక్షలో భాగంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు..మహిళా సంఘాల సభ్యులు 50 లేదా వంద మందితో క్లస్టర్ లుగా రూపొందించి, వారితో ఓర్వకల్లు ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు లో ఎం ఎస్ ఎమ్ ఈ లు ఏర్పాటు చేయించాలని ఏపీఐఐసీ జడ్ఎం, మెప్మా పీడీ, డిఆర్డిఏ పిడి, ఇండస్ట్రీస్ జిఎంను కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు వారం లోపు డీపీఆర్ లను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.. తడకనపల్లి కోవా తయారీదారులు, జూట్ బ్యాగ్ ఉత్పత్తులు చేసే వారు తదితర సంఘాల మహిళలను గుర్తించి, ఇందుకోసం ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఏపీఐఐసీ ద్వారా వీరికి సరిపడినంత భూమిని కేటాయించి, షాపులు నిర్మించడం జరుగుతుందన్నారు.. అలాగే ఉత్పత్తుల మార్కెటింగ్ కు కంపెనీలను టైప్ చేస్తామని, పీఎంఈజీపి, ముద్ర తదితర పథకాల ద్వారా రుణాలను ఇప్పించి, వారికి తగిన సహకారం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..రెవెన్యూ సర్వీసులు,సర్వే, పౌర సరఫరాలు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవలు తదితర అంశాల్లో లబ్ధిదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని, ఆయా శాఖలకు సంబంధించి డేటా తీసుకుని, వ్యతిరేకత అంశాల్లో తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ సేవలకు సంబంధించి లబ్దిదారుల్లో సంతృప్తి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు..స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు, మార్కెట్ యార్డులు, రైతు బజార్లు, అంగన్వాడీ కేంద్రాలు, పారిశ్రామిక సంస్థలు తదితర ప్రాంతాల్లో ఈ నెల మూడో శనివారం పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి శాఖల వారీగా కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్ధారించారని, ఆ మేరకు వాటికి ర్యాంకింగ్ లు ఇస్తారని కలెక్టర్ తెలిపారు..చర్యలు తీసుకున్న వివరాలను యాప్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు..వ్యవసాయ అనుబంధ శాఖల సమీక్షలో భాగంగా వచ్చే ఏడాదికి లక్ష్యం గా నిర్దేశించిన 64 వేల ఎకరాలకు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేలా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశించారు..అలాగే నిర్దేశించిన లక్ష్యం 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.. ఏపీఎంఐపీకి సంబంధించి, మంజూరు ఉత్తర్వులు జారీ చేసినవారికి డ్రిప్పు పరికరాల ఇన్స్టలేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. జలవనరుల శాఖకు సంబంధించి జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు,చేపట్టాల్సిన ప్రాజెక్టులు, ఆయకట్టు వివరాలు, సాగు, తాగునీటి అవసరాలు, కేటాయించిన బడ్జెట్, ఖర్చు తదితర పూర్తి వివరాలతో సమగ్రమైన నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ జలవనరుల శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. %చీ=జు+ూ% కు సంబంధించి మార్చి నెలాఖరుకు నిర్దేశించిన పని దినాల లక్ష్యాన్ని కచ్చితంగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెలాఖరున నిర్వహించనున్న కలెక్టర్ల కాన్ఫరెన్సు ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను సిపిఓ కు అందజేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.. బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఓ హిమ ప్రభాకర రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ హాస్టలల్లో అవినీతిపై ఏసీబీ, విజిలెన్స్ వారితో విచారణ జరిపించాలి

**నంద్యాల ప్రతినిధి. మార్చి 12. పల్లె వెలుగు** :నంద్యాల జిల్లా బీసీ వెల్ఫేర్ హాస్టలల్లో జరుగుతున్న అవినీతిపై ఏసీబీ, విజిలెన్స్ వారి తో విచారణ జరిపించాలని రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బందేల ఓబులేసు , డెమోక్రటిక్ విద్యార్థి ,యువజన సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ డిమాండ్ చేశారు.విద్యార్థుల దొంగ హాజరుల తో ప్రభుత్వ సొమ్ము ను స్వాహా బీసీ వెల్ఫేర్ వార్డెన్లు అధికారులు చేస్తున్నరాన్నరు. డీబిసిడబ్లుఓ లకు ప్రతి విద్యార్థి పై కమిషన్ వసూలు చేసి వార్డెన్లు ఇస్తున్నరాన్నారు.ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బందేల ఓబులేసు , డెమోక్రటిక్ విద్యార్థి ,యువజన సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న హాస్టల్ వార్డెన్ ల పై చర్యలు తీసుకోవాలని స్టేట్ బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. మల్లికార్జున ఐఏఎస్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక విజయవాడ సిటి తాడిగడప నందు గల స్టేట్ బిసి వెల్ఫేర్ ఆఫీసు నందు రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందేల ఓబులేసు డెమోక్రటిక్ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్.రియాజ్ బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. మల్లికార్జున ఐఏఎస్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో గల బీసీ హాస్టల్ వార్డెన్ లు విధులలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం కల్పించకుండా విద్యార్థుల కడుపు కొడుతూ ప్రభుత్వ నిధులు స్వాహా చేస్తున్నారని తప్పుడు విద్యార్థుల హాజరులతో ప్రభుత్వ సొమ్ము కు గండి కొడుతున్నారు అని ఇటువంటి వార్డెన్ లను సస్పెండ్ చేయాలని అదే విధంగా గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న డీబిసిడబ్లుఓ లక్ష్మి దేవి ని విధుల నుంచి తొలగించాలని వారు డైరెక్టర్ నీ కోరారు.



# బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం నిషేధం

**కర్నూలు పల్లె వెలుగు** .....బుధవారం కొడుమూరు కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వర్కూరు గ్రామంలో జరుగుతున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా సంచార చికిత్స కార్యక్రమ అధికారి డాక్టర్,రఘు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. డాక్టర్ రఘు ధూమపాన రహిత దినోత్సవం సందర్భంగా ప్రజలకు ధూమపానం చేయడం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి సంవత్సరం మార్చి నెల రెండవ బుధవారం జాతీయ ధూమపాన నిషేధ దినం నిర్వహిస్తామని, పొగ త్రాగడం వలన ఊపిరితిత్తుల క్యాన్సర్ కు దారి తీయవచ్చు, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ సోకి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని దీంతోపాటు జీర్ణశయ క్యాన్సర్ ,క్షయలాంటి వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంటుంది,కడుపులో అల్సర్లు ,రక్త సరఫరా దెబ్బతిని కాళ్ళకు,చేతులకు పుండ్లు వచ్చే అవకాశం ఉంది, పొగతో ఊపిరితిత్తుల క్యాన్సర్,నోటి క్యాన్సర్, అన్నవాహిక,మూత్ర పిండాల సమస్యలు,అధిక రక్తపోటు,గుండెపోటు వచ్చే ప్రమాదము, క్షయ సంక్రమించవచ్చును,పొగ త్రాగే వారి కంటే పీల్చేవారే అధికంగా వ్యాధుల బారిన పడుతున్నారని ,దూమపానం ప్రభావం చిన్నారులపై ఎక్కువ ఉంటుంది అని తెలిపారు.

,బహిరంగ ప్రదేశాల్లో పొగ త్రాగడాన్ని నిషేదిస్తూ 2003 లో చట్టం తెచ్చారని,ఈ చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగ త్రాగితే 200 రూపాయలు జరిమానా విధిస్తారని,18 సంవత్సరములలోపు పిల్లలు పోగాత్రాగడం చట్ట విరుద్ధమని తెలిపారు.పాఠశాల పరిధిలో 100 యార్డ్స్ లోపు పొగాకు ఉత్పత్తులు విక్రయించకూడదు.ధూమపానం మానలేకపోతున్న వారికి కర్నూలు సర్వజన ఆసుపత్రిలో డీ-అడిక్షన్ కేంద్రంలో అవసరమైనవారికి కౌన్సెలింగ్,చికిత్స అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమములో కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. మదన్ శేఖర్ , ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప, హెల్త్ సూపర్వైజర్ కమాల్ సాహెబ్‌లి సామాజిక ఆరోగ్య అధికారి ధరణి ,ఆరోగ్య కార్యకర్త రమాదేవి,ఆశా



కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# స్మశాన వాటిక కబ్జాకు గురి కాకుండా చూడాలి

**గుత్తి ( అనంతపురం జిల్లా) మార్చ్ 12**
**పల్లె వెలుగు పత్రిక**

గుత్తి పట్టణ శివాలయంలో ని వక్క లకుంట సమీపంలోని హిందూ స్మశాన వాటిక కబ్జాకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు దాసరి కాలనీ ప్రజలు వినతి పత్రం అందజేశారు. మరియు కాలనీ వాసులైన సునీల్, రంగయ్య మాట్లాడుతూ స్మశాన వాటిక వద్ద సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, విన్నవించుకున్నారు.



# వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో... యువత పోరు విజయవంతం...

## భారీగా తరలి వచ్చిన విద్యార్థులు, యువత








**- విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బాకాయిలను, యువతకు నిరుద్యోగ బృతి వెంటనే చెల్లించాలి... మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు**

**- విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనేతలు..**

**- కూటమి... చంద్రబాబు సర్కార్ పై నిరసన గళం విప్పిన విద్యార్థి సంఘాల నేతలు**

**- యువత పోరు కార్యక్రమానికి తరలివచ్చిన విద్యార్థులు, యువత, మద్దతు తెలిపిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేత...వైఎస్సార్సీపీ నాయకులు**

నంద్యాల ప్రతినిధి. మార్చి 12. పల్లె వెలుగు ):వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో జిల్లా కేంద్రాలలో యువత పోరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నంద్యాల జిల్లా పరిదిలోని అన్ని నియోజక వర్గాల ఇంచార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రజలు యువత పోరు కార్యక్రమంలో పాల్గొని అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని, నిరుద్యోగ బృతి చెల్లించాలని లేదా ఉద్యోగాలను కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తుతో చెలగాటం ఆడవద్దని, మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరంచేయరాదని, ప్రభుత్వమే నిర్వహించాలని కోరడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు యువత పోరు కార్యక్రమం వివరాలను తెలిజేస్తూ, కూటమి ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మాజీ మాజీ ఎమ్మెల్యేలు శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, డా. సుధీర్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు దాల్ మిల్ అమీర్ బాష, సూర్యనారాయణరెడ్డి,........ పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని, అధికారం చేపట్టిన నాటి నుండి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బాకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్యను రూపుమాపుతామని 20లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని లేనిపక్షంలో నిరుద్యోగ యువతకు నెలకు 3వేల రూపాయల బృతిని చెల్లిస్తామని మోసపు వాగ్దానాలు, బూటకపు మాటలతో యువతను మోసం చేశారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి అందులో కేవలం సామాజిక పెన్షన్ మాత్రమే ఇవ్వగలిగారని మిగతావాటిని గాలికి వదిలేశారని అన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే అందులో ముందస్తుగా 5 కళాశాలను ప్రారంభించడం జరిగిందని, మిగతా 12 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. కేటాయించిన మెడికల్ సీట్లు తమకు వద్దని చెప్పడం జరిగిందని దీనిని రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. కూటమి నేతలు మోసపు, బూటకపు హామీలతో గెలిచారని, నాడు ప్రజలు కూటమి పార్టీలపై నమ్మకంతో ఓట్లు వేశారని, నేడు ఉన్న దుస్థితి ప్రజలు గ్రహించాలని కోరారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పథకాలను ఇస్తుంటే రాష్ట్ర శ్రీలంకగా మారిపోతుందని విమర్శించారని, నేడు సంపద సృష్టిస్తామన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏమి చేశారని సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల మీద ప్రేమలేదని, సూపర్ సిక్స్ పథకాలు ఉసేలేదని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ పేద విద్యార్థుల బంగారుభవిషత్తు కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేస్తే ఆయన తనయుడు మరో నాలుగు అడుగులు ముందుకు వేసి విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీదీవెన వంటి బృహత్తర పథకాలను అమలు చేశారని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. అయితే ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తును నాశనం చేస్తుందని విమర్శించారు. వేంటనే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నేటికి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ బృతి చెల్లించాలని లేదా ఉద్యోగాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

## యువత పోరును విజయవంతం చేయండి



అనంతపురం అర్బన్ మార్చి 12 పల్లె వెలుగు వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరును విజయవంతం చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయన 'యువతకు పోరు' అనే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టేసిందని అన్నారు.

## పెరుగు ఒక ప్రసిద్ధ ఆరోగ్యకరమైన సహజ ఆహారం.



మంత్రాలయంమార్చి12 పల్లె వెలుగు ప్రతినిధి) పెరుగు శతాబ్దాలుగా మన ఆహారంలో ఒక భాగంగా ఉంది. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. పెరుగు ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు మరియు ప్రోబయోటిక్స్ యొక్క మంచి ఇది జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కానీ పెరుగు నుండి గరిష్ట ప్రయోజనాలను పొందడానికి, దానిని సరైన రీతిలో తినడం ముఖ్యం. పెరుగును తప్పుగా తినడం వల్ల దాని ఆరోగ్య ప్రయోజనాలను కోల్పోయే అవకాశం ఉంది. మనం ఇష్టానుసారంగా పెరుగు తింటే, మన శరీరం దాని నుండి ప్రయోజనం పొందదు. పెరుగు తినడానికి సరైన భోజనంతో పాటు పెరుగు తినండి.భోజనంతో పాటు పెరుగు తినడం వల్ల జీర్ణక్రియకు సహాయ పడుతుంది మరియు పోషకాల శోషణ పెరుగుతుంది.పెరుగులో చక్కెర కలపవద్దు. పెరుగు సహజంగానే కొంచెం తీపిని కలిగి ఉంటుంది. అదనపు చక్కెరను జోడించడం వల్ల పెరుగు యొక్క ఆరోగ్య ప్రయోజనాలు తగ్గుతాయి. గది ఉష్ణోగ్రత వద్ద పెరుగు తినండి. చల్లని పెరుగు లేదా రిఫ్రిజిరేటర్లో ఉంచిన పెరుగు తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. పెరుగును పండ్లతో కలిపి తినండి. పెరుగును పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలతో కలిపి తినడం వల్ల అది మరింత పోషకమైనదిగా మారుతుంది.రోజూ పెరుగు తినండి. పెరుగు యొక్క గరిష్ట ప్రయోజనాలను పొందడానికి, ప్రతిరోజూ దానిని తినడం చాలా అవసరం. పెరుగు తినడం వల్ల అది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పెరుగులో ప్రోబయోటిక్స్ ఆరోగ్యం మెరుగుపరచడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తినిపెంచుతుంది. పెరుగులో ఉండే విటమిన్లు మరియు ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఎముకలను బలపరుస్తుంది. పెరుగు కాల్షియం యొక్క మంచి మూలం, ఇది ఎముకలను బలోపేతం చేయడానికి సహాయ పడుతుంది.బరువు తగ్గడంలో సహాయపడుతుంది: పెరుగు ప్రోటీన్ యొక్క మంచి మూలం, ఇది బరువు తగ్గడంలో సహాయ పడుతుంది.చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. పెరుగులో ఉండే విటమిన్లు మరియు ఖనిజాలు చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయ పడతాయి. పెరుగు ఖాళీ కడుపుతో పెరుగు తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. రాత్రిపూట పెరుగు తినడం వల్ల కఫ సమస్యలు వస్తాయి. పెరుగును వేడి చేయడం వల్ల దానిలోని ప్రోబయోటిక్స్ నాశనం అవుతాయి. పెరుగులో చక్కెర కలపడం వల్ల దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గుతాయి. పెరుగు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందించే పోషకమైన ఆహారం.పెరుగు నుండి గరిష్టప్రయోజనాలనుపొందడానికి,దానినిసరిగ్గా తినడం చాలా ముఖ్యం.

# ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులకు ఆహ్వానం

### -భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్ అనుజ్ చందక్



నంద్యాల . మార్చి 12 . పల్లె వెలుగు దేశంలో ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాలపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఏప్రిల్ 30వ తేదీ నిర్వహించే సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నట్లు భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్ అనుజ్ చందక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిల్లో ఏవైనా పరిష్కారం కాని సమస్యలపై ఏప్రిల్ 30 నాటికి అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నట్లు భారత ఎన్నికల కమిషన్ తెలిపింది. గత వారం దేశంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో జరిగిన సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల సీఈవోలు డిఇఓలు మరియు ఈఆర్ఓ లను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా చర్చించాలని అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను పరిష్కరించాలని, మార్చి 31, 2025 నాటికి తీసుకున్న చర్యల నివేదికను కమిషన్కు సమర్పించాలని ఆదేశించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ మరియు రాజ్యాంగం అమలులో రాజకీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 %డ% 1951, ఓటర్ల నమోదు నియమాలు, 1960 ఎన్నికల నియమాల నిర్వహణ, 1961 గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్లు మరియు హ్యాండ్బుక్లు (%జుజ×% వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి) స్వేచ్ఛగా మరియు నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన మరియు పారదర్శక ఎన్నికల ప్రక్రియను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లుగా రాజకీయ పార్టీలకు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారని తెలిపారు.

## వైఎస్ఆర్సిపీ యువత పోరుబాట.

## భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు.



బేతంచెర్ల మార్చి 12 పల్లె వెలుగు టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కేంద్రమైన నంద్యాలలో చేపట్టిన,వైఎస్ఆర్సిపి యువత పోరు కార్యక్రమానికి బేతంచెర్ల మండలం నుంచి భారీగా వైఎస్ ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలోబేతంచెర్ల నగర పంచాయితి చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైయస్సార్సిపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు గూని నాగరాజు,నగర పంచాయితీ వైస్ చైర్మన్ నాగం వెంకటేశ్వర్లు, వైయస్సార్సిపి టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, బుగ్గన భాస్కర్ రెడ్డి, సలీం, ఖాజా, నిరంజన్,గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు వెంకీ రెడ్డి, మురళీధర్ రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, బోయపేట హరి, రామ్ శేఖర్, మహేంద్ర నాయుడు, తిరుమలేష్, బోగోలి రమేష్ నాయుడు, చిరంజీవి, భార్గవ్, మహేష్, తిక్క వెంకటేశ్వర్లు, ఉయ్యాలవాడ భాస్కర్, నడ్డి శ్రీనివాసులు, గజ్జి మురళి,కేశవ్. జీవన్, పాల్గొన్నారు.



# డాక్టర్ సి. సుదర్శన బాబు ఆకస్మికంగా తనిఖీ



సిరివెళ్ల పల్లె వెలుగు **స్థానిక ఆసుపత్రిని మరియు శిరివెళ్ళ 2 సచివాలయాన్ని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి :** బుధవారం నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత భారతదేశం గా మనము ఇప్పుడు కేవలము టీకాల వల్లే సాధ్యమైందని కాబట్టి క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయంలో నిర్దేశించిన మోతాదు భారత ప్రభుత్వంచేఅందించబడుతున్న వ్యాక్సిన్లు చిన్నపిల్లలు మరియు గర్భవతులు తప్పనిసరిగాతీసుకోవాలని తెలిపారు. వ్యాక్సిన్ తయారు చేసినప్పటి నుండి పిల్లవానికి వ్యాక్సిన్ ఇచ్చేంతవరకు 2–8ల్లీ ఉష్ణోగ్రతతో శీతలీకరణ సిస్టం నిర్వహించ బడటము వల్ల వ్యాక్సిన్ పొటెన్షియల్ లెవెల్స్

సురక్షితంగా ఉంటాయని తెలిపారు టీకాలు పిల్లల ఎదుగుదల లో కీలకమైన పాత్ర పోషిస్తాయని పిల్లలకు ఆరోగ్యం ఇవ్వాలంటే టీకాలు ఇవ్వాలని ఈ టీకాలు కొన్ని కోట్ల మంది ప్రాణాలు కాపాడతాయని తెలిపారు ప్రాణాంతకమైన జబ్బుల నుండి వాళ్ళని వాళ్ళు రక్షించుకునేట్లు రోగనిరోధక శక్తిని కలిగిస్తాయని తెలిపారు. మరియు పుట్టిన 24 గంటల లోపల బీసీజీ, పోలియో, హెపటైటిస్ బి వ్యాక్సను తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం చిన్న పిల్లలకు మరియు గర్భవతులకు ఉచితంగా 12 రకాల జబ్బుల నుండి రక్షణ కొరకు భారత ప్రభుత్వం అందిస్తున్నదని 2014 సంవత్సరంలో భారతదేశం ఫ్రీ పోలియో కంట్రీగా సర్టిఫై చేయబడిందని ప్రాణాంతకమైన వ్యాధుల నుండి రక్షణ కల్పించడమే ఈ కార్యక్రమము ఉద్దేశమని తెలిపారు. కాబట్టి యూనిసెఫ్ మరియు భారత ప్రభుత్వం చే నిర్వహించబడే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు క్రమం తప్పకుండా నిర్దేశించిన సమయంలో బుధవారము శనివారం,సెషన్స్ ఖచ్చితంగా నిర్వహించాలని మిస్సింగ్ పిల్లలకు శనివారం నాడు వ్యాక్సిన్ అందేటట్లు చూడాలని తెలిపారు. డ్యూ లిస్టు కచ్చితంగా నిర్వహించి ప్రణాళిక ప్రకారము పిల్లలకు వ్యాక్సిన్ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ముఖేష్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి పీహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ కోర్సు పై అవగాహన సదస్సు



నంద్యాల ప్రతినిధి. మార్చి 12 .పల్లె వెలుగు రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు స్పోకెన్ ట్యుటోరియల్ ఐ ఐ టి బొంబాయి వారు ఆన్లైన్ కోర్సు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి , ఈ కోర్సు సంబంధించి కన్వీనర్ గా ఉన్న కళాశాల అధ్యాపకులు మాధవరెడ్డి ,ప్రత్యూష మరియు ఆన్లైన్ కోర్సు అభ్యసించే విద్యార్థులు పాల్గొన్నారు.శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ స్పోకెన్ ట్యుటోరియల్ ఐఐటి బొంబాయి వారు మనతో అంగీకార పత్రం కలిగి ఉన్నారు, వారు మనకి ఉచితంగా ఆన్లైన్ కోర్స్ ప్రతి సంవత్సరం అందిస్తారు, మీరు దీనికి ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు ఉచితంగా ప్రతిసారి మనకి అందిస్తారు దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి, దీనివల్ల మీకు సరియిన అవగాహనతో కూడిన విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలకు కూడా ఉపయోగపడుతుంది అలాగే మీరు కూడా ఒక కోర్సు నేర్చుకున్నట్లు ఉంటుంది అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు దీనిని ఈసారి కన్వీనర్ గా మాధవరెడ్డి సార్ మరియు ప్రత్యూష మేడం విద్యార్థులను తీసుకొని వారికి ఆన్లైన్ కోర్స్ గురించి తెలియజేసే భాధ్యత వహించారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా ఆన్లైన్ క్లాసెస్ విని ఆన్లైన్ కోర్స్ పూర్తిచేసి 27 మంది విద్యార్థులు సర్టిఫికెట్లని అందజేసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఇలాగే ఈ ఆన్లైన్ కోర్స్ నీ వినియోగించుకోవాలి అని కన్వీనర్ తెలియజేశారు.

# విద్యార్థుల భవిషత్తుతో చెలగాటం ఆడవద్దు

### -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. మార్చి 12 . పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తుతో చెలగాటం ఆడవద్దని పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నగదును వెంటనే చెల్లిచాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు కళాశాలల్లో ఫీజు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు వారిని కళాశాల నుండి వెనక్కి పంపిస్తున్నారని వారి భవిషత్తు నాశనం అవుతుందని తెలిపారు. యువత పోరు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన సందర్భంలో నంద్యాల నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, వైఎస్సార్సీపీ మేధావుల సంఘం నాయకుడు రసూల్ ఆజాద్, వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి కారురవికుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లిచాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని వారి భవిషత్తుతో ఆడుకోవద్దని అన్నారు. తల్లికి వందనం, నిరుద్యోగ బృతి అమలు ఎక్కడని సూటిగా ప్రశ్నించారు. 20లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారని అమలు చేయలేదని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే వాటిని లాక్కునేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని, నిర్మాణాలు జరుపకుండా అడ్డుకుంటున్నారని ఇది సమంజసంగా లేదన్నారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో పేదలకు ఇచ్చిన స్థలాల విషయంలో ఇలాగే జరిగిందన్నారు. అదేవిధంగా నంద్యాల పట్టణానికి సంబంధించి ఎస్సార్బీసీ కాలనీ సమీపంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో యదేచ్ఛగా మట్టి త్రవ్వకాలను నిర్వహిస్తున్నారని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృ ష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అటువంటి చర్యలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. నందమూరి నగర్–వైఎస్సార్ నగర్ మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరంలో పూర్తి చేసి స్థలాలకు చెందిన వారికి కాంపన్సేషన్ ఇవ్వాలని కోరారు. నంద్యాల మున్సిపాలిటీలో ఇంటి పన్ను మినహాయింపు ధృవపత్రాల కొరకు వచ్చిన మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ మృతి చెందడం బాధాకరం అని, ఆయన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరగాఈవిషయాన్ని మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపిందని, వారికి ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.



# దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం



## పరిష్కార విధానంపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఐవిఆర్ఎస్ సర్వే ధరఖాస్తుదారుడి పట్ల మర్యాదగా ప్రవర్తించాలి.. సమస్యను సావధానంగా వినాలి -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి , 12 : పల్లె వెలుగు దరఖాస్తుదారుడు సంతృప్తి చెందులా పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం విధానం ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తహసీల్దార్ లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యే, తదితర ప్రజాప్రతినిధుల నుండి అందిన దరఖాస్తుల పరిష్కార అంశంపై ఆర్డీఓ, తహశీల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. పేదప్రజలు పిజిఆర్ఎస్ లో తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ దరఖాస్తులు సమర్పిస్తుంటారని, వాటికి అర్హత కలిగిన ధరఖాస్తులలో ఫిర్యాదీదారుడు సంతృప్తికరమైన రీతిలో నాణ్యమైన పరిష్కారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, తదితరాల వారి వద్ద నుండి అందిన ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్హత లేని దరఖాస్తులను తిప్పి పంపుతూ అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారునికి, సదరు ప్రజాప్రతినిధికి తెలియజేయాలన్నారు. దరఖాస్తు అందిన తరువాత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారా , పరిష్కార విధానం, అధికారుల ప్రవర్తన, తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫిర్యాదీదారుడితో ఐవిఆర్ఎస్ విధానంలో ఫోన్ ద్వారా ప్రజల స్పందనను అడిగి తెలుసుకుంటారని, అధికారుల ప్రవర్తన, నడవడిక, జవాబుదారీతనం తదితర అంశాలను కూడా అడిగి



తెలుసుకుంటారన్నారు. భూ వివాదాల పరిష్కారంలో రెవిన్యూ అధికారులు నిబంధనల ననుసరించి చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం మండల రెవిన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు.

రెవిన్యూ చట్టాలపై తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగిఉండాలని, తాను మండల పర్యటనలలో తహసీల్దార్ కార్యాలయం, ఇతర మండల కార్యాలయాలను సందర్శించి ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తుల పరిష్కార విధానాన్ని పరిశీలిస్తామన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరన్ రాజ్, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, ఎస్డిసి భాస్కర్, జిల్లాలోని అన్ని మండలాలాల తహసీల్దార్లు, పాల్గొన్నారు.

# రాజుపాలెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్



రాజుపాలెం మండలం పల్లె వెలుగు పత్రిక మార్చి :12 ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని రాజుపాలెం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ లో సి.సి.టి.ఎన్.ఎస్ పనితీరును పరిశీలించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్.పి గారు అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.కోర్టు లో ఉన్న కేసుల విచారణ త్వరిత గతిన జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్.పి వెంట ప్రొద్దుటూరు డి.ఎస్పీ శ్రీమతి పి.భావన, ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ బాల మద్దిలేటి, ఎస్.ఐ వెంకటరమణ, సిబ్బంది ఉన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం

## ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.1.00 లక్ష అదనపు ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు ...బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు .బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ లబ్ధిదారులకు అందచేయనున్న అదనపు ఆర్థిక సహాయం అంశంపై కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి డిసెంబర్ 10, 2024 తర్వాత నిర్మాణంలో పురోగతి లో ఉన్న ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి. ఓ . ఆర్టీ నెం .09 తేదీ 10-03-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు...ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు, పివిటీజీలకు రూ.1.00 లక్ష అదనపు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు . జిల్లాలో హౌసింగ్ కింద 39 వేల వరకు ఇళ్లను మంజూరు కాగా, ఇందులో 22 వేల 590 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు...ఇంకా 16 వేల 91 ఇళ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.. హౌసింగ్ పథకం కింద 9 వేల 446 మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ లబ్ధిదారులు ఉన్నారని, ఇందులో 4 వేల 28 మంది ఎస్సీ లు, 5 వేల 170 మంది బీసీ లు, 248 మంది ఎస్టీ లు ఉన్నారన్నారు.. జిల్లాలో ఎస్సీ, బిసి లకు అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు అదనంగా 75 వేల రూపాయలు, పివిటిజి లకు అదనంగా లక్ష రూపాయలు ఇవ్వడం ద్వారా జిల్లాలో అదనంగా 47.85 కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు... మరో 2 రోజుల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు, హౌసింగ్ ఇన్చార్జి లు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సాయం గురించి వివరిస్తారన్నారు.. వారందరికీ కూడా మరల ఎఫ్ టీ ఓ జెనరేట్ చేసి హౌసింగ్ పథకం కింద అదనపు ఆర్థిక సహాయం అందచేస్తారన్నారు.. డిసెంబర్ 10, 2024 నాటికి ప్రోగ్రెస్ లో ఉన్న ఇళ్ళ నిర్మాణ లబ్ధిదారులకు ఈ అదనపు ఆర్థిక సాయం వర్తిస్తుందన్నారు.. జిల్లాలో బేస్మెంట్ లెవెల్ లో 7 వేల 900 మంది ఇళ్ళు ఉన్నాయని, ఎల్ ఎల్ లో 1000 ఇళ్ళు, రూఫ్ లెవెల్ లో 1500 ఇళ్ళు, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని, వివిధ కారణాల వల్ల ఇళ్ళ నిర్మాణాలు ఆగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అందించే అదనపు ఆర్థిక సాయాన్ని వినియోగించుకుని ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ గృహ లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.. ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇప్పటివరకు 39 వేల వరకు దరఖాస్తులు వచ్చాయన్నారు..ఇళ్ళ స్థలం, ఇల్లు మంజూరు కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.. ప్రెస్ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి అజయ్ కుమార్ పాల్గొన్నారు..

# కుప్పంలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలి

## - ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



చిత్తూరు జిల్లా చీఫ్ బ్యూరో పల్లె వెలుగు కుప్పం, మార్చి 12 : తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అసెంబ్లీ మండలి సమావేశంలో మాట్లాడుతూ ట్రిపుల్ ఐటి ఇప్పటికే కడప, శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలులో ఉన్నాయని పేర్కొన్నారు. చిత్తూరులో ట్రిపుల్ ఐటి లేదని వాటిని చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో సుమారు 600 పైచిలుకు ఎకరాల్లో ద్రావిడ విశ్వవిద్యాలయం నెలకొని ఉందన్నారు. అందులో ట్రిపుల్ ఐటి ఏర్పాటు చేసి చిత్తూరు జిల్లా వాసులకు ట్రిపుల్ ఐటి విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మండలి సమావేశంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు.

# భవన నిర్మాణానికి 24 గంటల్లో అనుమతులు




## ప్రాంతీయ పట్టణ ప్రణాళిక జోనల్ డిప్యూటీ డైరెక్టర్ విజయ భాస్కర్ నూతన మార్గదర్శకాలపై సిబ్బందికి అవగాహన సదస్సు హాజరైన ఉమ్మడి జిల్లా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు

కర్నూలు పల్లె వెలుగు .. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో భవన నిర్మాణ అనుమతుల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం ఇక ఉండదని, ధరకాస్తు చేసుకున్న 24 గంటల్లో అనుమతులు పొంది నిర్మాణాలు ప్రారంభించుకోవచ్చని పట్టణ ప్రణాళిక శాఖ అనంతపురం ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ బి.విజయ భాస్కర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మున్సిపాలిటీల పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, లైసెన్స్ ఇంజనీర్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణాలకు అనుమతుల్లో జాప్యాన్ని నిరోధిస్తూ ప్రభుత్వం కొత్తగా పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని, తద్వారా దరఖాస్తు పోర్టల్లో అప్లోడ్ చేసిన గంటల వ్యవధిలోనే అనుమతులు పొంది పనులు ప్రారంభించుకోవచ్చని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సైతం పొందవచ్చన్నారు. 18 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో గ్రౌండుతో పాటు మరో నాలుగు అంతస్తుల భవన నిర్మాణాలకు వాటి యజమానుల స్వీయ ధ్రువీకరణతో కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల నుంచి ఆన్లైన్లో అనుమతులు తీసుకొవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం సమీపంలోని లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తులు, అనుబంధ పత్రాలతోపాటు వాటిని ధ్రువీకరిస్తున్నట్లుగా అంగీకార పత్రాన్ని ఆన్లైన్ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థ పోర్టల్లో అప్లోడ్ చేయాలని, అర్జీతోపాటు అనుబంధ పత్రాలను పోర్టల్ ద్వారా పరిశీలించి అనుమతులిచ్చేలా ప్రత్యేక సాఫ్ట్వేర్ను ప్రభుత్వం రూపొందించినట్లు వెల్లడించారు. నిర్మాణం పూర్తయ్యాక, మళ్లీ ఆన్లైన్ పోర్టల్లోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం



దరఖాస్తు చేసుకోవచ్చనని తెలిపారు. భవన నిర్మాణాలకు ఆన్లైన్లో అనుమతులు తీసుకున్నాక పనుల నిర్వహణపై పట్టణ ప్రణాళిక అధికారులు ఇప్పటివరకు చేపట్టిన పోస్ట్ వెరిఫికేషన్ పద్ధతిలో సైతం ప్రభుత్వం చట్టసరవణ చేసిందన్నారు. సర్వే రిపోర్ట్, స్థలం విలువ ఆధారిత సర్టిఫికెట్ తదితరాలు తప్పనిసరని, దీనికి విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించినట్లు ఆకస్మిక తనిఖీల్లో వెల్లడైతే అనుమతులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. టెక్నికల్ పర్సన్ల పరంగా తప్పులు చేసినట్లు నిర్ధారణైతే అలాంటి వారి లైసెన్సులు ఐదేళ్ల పాటు రద్దు అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ శ్రీ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ శోభన్ బాబు, జిల్లా డీటీసీపీఓ శశిలత, నంద్యాల అసిస్టెంట్ సిటీ ప్లానర్ మూర్తి, ఆర్డీడీటీపీ టిపిఏ ఓంకార్, కూడా ఈఈ సురేష్ కుమార్, వివిధ మున్సిపాలిటీల టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, వార్డ్ ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు ఎల్.టి.పిలు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు సజావుగా, కట్టుదిట్టంగా నిర్వహించాలి...

## స్వచ్ఛాఆంధ్ర కార్యక్రమాలు పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యం తో చేపట్టాలి... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్....

కర్నూలు , పల్లె వెలుగు ..రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జరగబోవు పదవ తరగతి పరీక్షలు మరియు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు.బుధవారం సాయంకాలం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై పలు సూచనలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు మరియు పి 4 సర్వే , మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రాష్ట్రంలో 6,19,275 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష వ్రా యబోతున్నారని. పరీక్షల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని, ప్రతి పరీక్ష గది యందు సరియైన వెలుతురు , ఫ్యాన్లు , త్రాగునీటి సౌకర్యం, బాత్రూం సౌకర్యం కలిపించాలని , పరీక్ష వ్రాసే అభ్యర్థులు అందరూ నిర్దేశిత సమయం కు ఉండాలని, పరీక్షల నిర్వహణకు పోలీసు వారు ముందుగానే సంబంధిత పరీక్ష కేంద్రాలకు కావలసిన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించినారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష గదికి పంపాలని , ఇన్విజిలేటర్లు ,సూపర్వైజర్లు, సిబ్బంది సెల్ ఫోన్లతో పరీక్షా కేంద్రాలకు రాకూడదని , పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి మూడవ శనివారం ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ దివస్ గా పాటించి వంద శాతం ప్రజల భాగస్వామ్యం తో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్య ఉండాలని కోరారు. అన్ని ప్రవేట్ సంస్థలలో కూడా కార్యక్రమాలు జరిగే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సారి థిమ్ " రీ యూజబుల్స్ ను ప్రోత్సహించే ఉద్దేశ్యం" కావున ఈ విధమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్టోబరు 2 వ తారీఖు నాటికి కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ 100% సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు.కిచెన్ గార్డెన్స్ ను ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలయిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రెవెన్యూ సర్వీసెస్, ఆసుపత్రులు , గుడు లలో లు మొదలగునవి అమలు జరుగుతున్న తీరు పై ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో అభిప్రాయ సేకరణ ప్రజల నుండి ఐవిఆర్ఎస్ , వాట్సప్ , మరియు క్యూఆర్ కోడ్ ల ద్వారా సేకరించడం జరిగిందని అందులో కొన్ని జిల్లాలు కొన్ని విషయాల లో వెనుకబడి ఉన్నాయని తెలియజేశారు.వీటిని జిల్లా కలెక్టర్ లు సమీక్షించుకొని లోటు పాట్లు సరి చేసుకునే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ,జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య , ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్ పి సి ఈ ఓ, సిపిఓ, డిఈఓ, పీడీ డిఆర్డిఏ, జె.డి పశుసంవర్ధక శాఖ,ఎస్ ఇ ఆర్ డబ్లు ఎస్ ,ఎస్ ఇ ఇరిగేషన్, ఎస్ఇ పి.ఆర్, పి డి డ్వామా, మున్సిపల్ కమిషనర్ లు, డి ఎం హెచ్ ఓ, డి సి హెచ్, డి ఎస్ ఓ , పి డి ఐసిడిఎస్, టూరిజం అధికారులు పాల్గొన్నారు.




# ప్రజల పక్షాన నిలిచిన నేతను వదులుకున్నామని రాష్ట్ర ప్రజల ఆవేదన.... పార్టీ ఆవిర్భావ సభలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

## ఘనంగా వైయస్సార్ సిపి ఆవిర్భావ దినోత్సవం బాణ సంచా పేల్చి సంబరాలు జరుపుకొన్న వైయస్సార్ పార్టీ శ్రేణులు

బనగానపల్లె మార్చి 12 పల్లె వెలుగు ప్రజల పక్షాన నిలిచి ప్రజల బాగోగులు చూసిన నేతను వదులుకున్నామని రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం బనగానపల్లెలో మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి స్వగృహ ఆవరణలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి ,ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కి రెడ్డి సుబ్బారెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి , నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ

వైయస్సార్ పార్టీ నాయకుల ,కార్యకర్తల త్యాగ ఫలమే వైయస్సార్ పార్టీ అని అన్నారు. పెద్ద ఎత్తున బాణ సంచా పేల్చి వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైయస్సార్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపి పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వైయస్సార్ పార్టీ ప్రజల గుండెల్లో నుంచి పుట్టుకొచ్చిన పార్టీ అని ఈ పార్టీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుకూలంగా నడిచే పార్టీ అని కొనియాడారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ ,రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి మహత్తర పథకాలను పేదలకు అందించాలనే మహత్తరమైన ఆశయంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని చెప్పారు. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేసిందని ఈ పరిస్థితుల్లో దిక్కుతోచని ప్రజలు ప్రజల పక్షాన నిలబడ్డ నాయకున్ని ఎందుకు వదులుకున్నామని ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలందరూ బాధపడుతున్నారని అన్నారు ఈరోజు వైయస్సార్ పార్టీకి అండగా కోట్లాదిమంది వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అండగా ఉన్నారని తెలిపారు. ప్రజల పక్షాన ప్రజానేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం యువత కోసం పోరాటం చేస్తూనే ఉంటారని చెప్పారు.



# సెక్షన్ 22 ఏ1 భూముల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. మార్చి 12 . పల్లె వెలుగు :సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారం పై స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములు నిషేధిత జాబితాలో నుండి తొలగింపుపై జిల్లాస్థాయి స్క్రుటీనీ కమిటీ సమావేశం జరిగింది. నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డోన్ ఆర్డిఓ నరసింహులు సంబంధిత మండల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారం పై వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములను నిషేధిత జాబితాలో తొలగించేందుకు 24 దరఖాస్తులను స్వీకరించారని ఇందుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వాళ్లందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న చుక్కల భూములు, సెక్షన్ 22 ఏ1 భూములను పరిశీలించి అర్హతను బట్టి నిషేధిత జాబితాలో నుండి డీనోటిఫై చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు మండల తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

## గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు అదనపు నిధులను కల్పించిన గృహనిర్మాణ శాఖ....



పల్లె వెలుగు వెలుగోడు: మండలం లో గృహాలు నిర్మించుకుంటు ఆర్థికంగా వెనుక పడ్డ లబ్ధి దారులకు గృహ నిర్మాణశాఖ అధికారులు గతం లో ఇచ్చిన బిల్లులకు అదనంగా యస్.సి మరియు బి.సి,లకు 50వేలు, ఎస్టీ,లకు 75వేలు, చెంచులకు 1లక్ష, రూపాయలు ప్రభుత్వం వారు అదనంగా ఇస్తున్నటుగా నంద్యాల జిల్లా గృహనిర్మాణ శాఖ ఈ ఈ కోల. వెంకటేశ్వర్లు , గురువారం హౌసింగ్ లే అవుట్ నందు లబ్ధిదారుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మధు సుధన్ రెడ్డి , మండల రెవిన్యూ తహసీల్దార్ శ్రీనివాసులు , హౌసింగ్ ఏ ఈ శ్రీనివాసులు ,ఎంజైరేగ్స్ ఏ పి ఓ మరియు సిబంది, గృహ నిర్మాణ లబ్ధిదారులు మరియు వెలుగోడు మండల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే లబ్ధిదారుల గృహాలను క్షేత్ర పరిశీలన చేసి వారికి అవగాహన కల్పించి గృహాలు త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారులు మరియు సిబ్బంది సూచించారు.



## బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. మేళా ను సద్వినియోగం చేసుకోండి. కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 12 పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి 20 వరకు నిర్వహించనున్న బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. మేళాను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బి.పి.ఎస్.) -2019, లే అవుట్ రేగులరైజేషన్ స్కీమ్ (ఎల్.ఆర్.ఎస్.)-2020 లో పెండింగ్ లో వున్న దరఖాస్తులను క్రమబద్దీకరణ చేసుకోవడానికి, టి.డి.ఆర్. లపై అవగాహన కల్పించనున్నామని తెలిపారు. మార్చి 13 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. సెలవు రోజుల్లో ఉండదని, ఎల్.టి.పిలు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## దుకాణదారులు తమ షాపుల దగ్గర డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలి



మహానంది మార్చి 12 పల్లె వెలుగు - దుకాణదారులు తమ షాపుల దగ్గర డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు.దుకాణాదారులు తమ షాపుల దగ్గర తడి చెత్త,పొడి చెత్తకు వేరువేరుగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా విధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఉషారాణి పాల్గొన్నారు.

## జిల్లాలోని రైతులు అధిక ఆదాయం పొందేందుకు పూల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.




భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 12 పల్లె వెలుగు జువ్వలపాలెం రోడ్డు ఆనంద ఇన్ హౌటల్ నందు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పూలసాగు మరియు ఉద్యాన విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన సదస్సు లో రైతులకు శిక్షణ తరగతుల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత పూల ప్రదర్శనను తిలకించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సింగపూర్, మలేషియా దేశాలతో పాటు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, రాయలసీమ, కడియం పూల సాగుకు ప్రసిద్ధిగాంచడంతోపాటు, అక్కడి రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారు అన్నారు. జిల్లాలో ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పూల్ మకాన్ సాగుకు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని పెనుగొండ, సిద్ధాంతం ప్రాంతాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారని, అలాగే జిల్లాలో పువ్వుల సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించి రైతులను అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. పూల సాగుకు ప్రాథమిక పెట్టుబడి కొంత ఎక్కువగా ఉన్న పువ్వులు కోతకు వస్తే అధిక ఆదాయాన్ని పొందుతారన్నారు. పూల సాగుకు పెట్టుబడిగా టర్మ్ లోన్స్ 5 సంవత్సరాలు అనంతరం చెల్లించేలా అందజేయడం జరుగుతుందని, అలాగే నా బార్డు, డిఆర్డిఏ రుణాలుతో పాటు, ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మల్లె తోట సాగుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. డెకరేటివ్ ఫ్లవర్స్ కు దేశ, విదేశాలలో మంచి గిరాకీ ఉందని, పెరవలి మండలం కాపవరంలో ఐదు ఎకరాలలో ఆర్కిడ్ ఫ్లవర్స్ సాగు విజయవంతంగా చేస్తున్నారని, నేను కూడా స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఒక్కొక్క పువ్వు సుమారు రూ.30/- నండి రూ.150/- వరకు ధర పలుతోందని, అంతకన్నా ఎక్కువ ధర పలికే పువ్వులు కూడా ఉన్నాయన్నారు. పాలి హౌస్ షేడ్స్ లో ఈ పువ్వుల సాగును చెప్పటాల్సి ఉందన్నారు. పూలు సాగుకు తక్కువలో తక్కువ 10 సెంట్లు నుండి ఒక ఎకరం వరకు సాగు చేసుకోవచ్చని, దశల వారి సాగును పెంచుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎక్స్పోరర్ విజిట్స్ ను ఏర్పాటు చేయాలని, రైతులను కలిసి అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. పువ్వులు సాగు అధిక ఆదాయంతో పాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలుగచేస్తాయని, సాగుదారులకు సంతృప్తినిస్తాయన్నారు. ప్రపంచంలో పూల సాగులో భారతదేశం రెండవ స్థానంలోను, చైనా మొదటి స్థానంలోను ఉన్నాయన్నారు. మన దేశంలో 2,85,000 హెక్టార్లలో పూల సాగు జరుగుతుందన్నారు. ప్రపంచంలో 35 శాతం పూల సాగు భారతదేశంలో ఉన్నదని తెలిపారు. తమిళనాడులో 21%, కర్నాటకలో 16%, ఆంధ్రప్రదేశ్ 14% పూల సాగు చేస్తున్నారన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ 19,000 హెక్టార్లలో పూల సాగు చేస్తూ 3 వ స్థానంలో ఉన్నదన్నారు. జిల్లాలో ప్రస్తుతం పూల సాగును రైతులు తక్కువ స్థాయిలో చేపట్టడం జరిగిందని, మన జిల్లా వాతావరణం, నేలలు, పుష్కలమైన సాగునీరు పులసాగుకు అనువైనవన్నారు. ప్రభుత్వము పెద్ద ఎత్తున పూలసాగును ప్రోత్సహిస్తున్నదన్నారు. మన జిల్లాలో 2 లక్షల హెక్టార్లు సాగు భూమిలో 1.20 లక్షల హెక్టర్లు వరి సాగు ఉన్నది. 50,000 హెక్టార్లలో ఆక్వా చెరువులు ఉన్నాయని తెలిపారు. ఇతర వ్యవసాయ పంటలు పోను 15,000 హెక్టార్లలో మాత్రమే ఉద్యాన పంటల సాగు ఉన్నదన్నారు. జిల్లాలో రైతులు అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటల వైపు పంట మార్పిడి చేయాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల కొరకు సాగు భూమి లభ్యత తక్కువ ఉన్న కారణంగ తక్కువ విస్తీర్ణంలో చేపట్టి పాలి హౌస్ విదానం ద్వారా హై వాల్యూ క్రాప్స్ ని పండించాలని సూచించారు. పాలి హౌస్ సాగులో బహిరంగ సాగు కంటే మూడు రేట్లు దిగుబడులు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నదన్నారు. పాలి హౌస్ ద్వారా క్యాప్సికమ్, బ్రిటిష్ కుకుంబర్, జెర్బరా, ఆర్కిడ్ వంటి అధిక విలువ గల కూరగాయలు మరియు పూల సాగును చేపట్టి లాభాలను పొందవచ్చు అన్నారు. పాలి హౌస్ నిర్మాణానికి అయ్యే ఖర్చులో 50% రాయితీగా గరిష్టంగా ఎకరానికి రూ.16.00 లక్షల రాయితీ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పాలి హౌస్ లో పూలు మరియు కూరగాయల పంటల సాగుకు ఎకరానికి గరిష్టంగా రూ.5.00 లక్షల రాయితీ సదుపాయం వుందని తెలిపారు. అవకాశాన్ని అభ్యుదయ రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తొలుత పూల సాగు పై కెవికె హెడ్ డా.మల్లికార్జున్, డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ డాక్టర్ డివిఎస్ రాజు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పూల సాగుకు ఉన్న అవకాశాలు, దేశ విదేశాల్లో మార్కెటింగ్ వంటివాటిపై కార్యక్రమంలో వివరించారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్ దేవానంద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, నాబార్డ్ డీడీఎం టి.అనిల్ కాంత్, ఉండి కెవికె హెడ్ అండ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున్, కడియం మండలం వేమగిరి రీజనల్ సెంటర్ డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డివిఎస్ రాజు, హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి, కొవ్వూరు హార్టికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, సైంటిస్ట్ డాక్టర్ వి.శివకుమార్, వేమగిరి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రాంపాల్, రైతులు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం




కొత్తపల్లి: పల్లె వెలుగు పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు సురక్షితమైన మంచినీరు అందించేందుకు కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ జోనల్ మేనేజర్ దామోదర్ నాయుడు, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ కిషోర్, ఏరియా మేనేజర్ సుబ్బారెడ్డి, జోనల్ హెచ్ ఆర్ మహేష్లు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులకు చేయూతగా రసాయణ ఎరువులు, పురుగుమందులు, ఇతర క్రిమి సంహరకాలను అందిస్తున్న కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుందన్నారు. దీని ద్వారా విద్యార్థులకు శుభ్రమైన, సురక్షితమైన త్రాగునీరు అందించడమే సంస్థ లక్ష్యమన్నారు. ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ద్వారా విద్యార్థులు త్రాగునీటి సంబంధిత వ్యాధుల బారిన పడకుండా.. ఆరోగ్యంగా ఉండేందుకు దోహద పడుతుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ కోరోమండల్ సంస్థ విద్యార్థుల ఆరోగ్యంపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన కోరోమండల్ సంస్థకు మా కృతజ్ఞతలు అన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి గ్రోమోర్ మేనేజర్ నాగ శేషులు, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనాథ రెడ్డి, పాఠశాల చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కొరకు కలసి రండి - పోరాడుదాం- సిపిఎం.



బేతంచెర్ల మార్చి 12 పల్లె వెలుగు సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలసి పోరాడుదాం రండి అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి ఎం. మధు శేఖర్ అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని తాసిల్ పేట,బోయపేట.గొల్లపేట తదితర కాలనీలలో,సిపిఎం పార్టీ నాయకులు బి రామాంజనేయులు, జి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ నాయకుల కార్యకర్తల బృందం గొల్లపేట, బోయపేట ఆయా కాలనీలలో పర్యటించినప్పుడు ప్రజలు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది.బోయపేటలో విద్యుత్తు స్తంభాలు ఇంటికి అతి సమీపంలో మరియు గోడకు ఆనుకొని 8 ఇనుప కరెంటు స్తంభాలు ఉండడం వలన, ఆ స్తంభాల నుండి సర్వీస్ వైర్లు, అలాగే మెయిన్ వైర్లు, ఇళ్ల పైన, గోడల పైన వేలాడుతున్నాయి.వర్షాకాలం వచ్చిందంటే కరెంట్ షాక్ కొట్టి చాలా ఇబ్బందులు పడుతున్నామని, అలాగే ఎండాకాలం వచ్చిందంటే గాలులకు కరెంటు తీగలు తీగలు తెగిపడి, ఏ క్షణాన ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. అలాగే బోయపేటలోని మిద్దె వారి సందులో డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక విపరీతంగా విషపూరిత పాములు, ఇళ్లల్లోకి వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు లేవని, అర్హత ఉన్న పెన్షన్ ఇవ్వడం లేదని,గత వైయస్ఆర్పి ప్రభుత్వానికి ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం లేదని అన్నారు. అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి కూడా సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి, అన్ని విధాలుగా అర్జీలు సమర్పించిననూ,ఇంతవరకు ఫలితం లేదని సిపిఎం పార్టీ నాయకుల దృష్టికి తీసుకుని వచ్చారు. స్పందించిన సిపిఎం పార్టీ నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం పొందేందుకు, మీరంతా కలిసి వస్తే తప్పకుండా మీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. రవికుమార్, చిన్న వెంకటేశ్వర్లు, టింగు, యువరాజు, రాజు, బక్కన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జకుల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయండి



నంద్యాల ప్రతినిధి. మార్చి 12 . పల్లె వెలుగు ఈనెల 14 వ తేదీన నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రజకుల ఆత్మీయ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ రజక ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రజక జేఏసీ నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ఉన్నటువంటి అన్ని రజక సంఘాలను కలుపుకొని ఒక జేఏసీగా ఏర్పడి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నంద్యాల పట్టణంలోని మరియు పరిసర గ్రామాలలో ఉన్నటువంటి రజకులందరు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక జేఏసీ అధ్యక్షులు సురేష్, గౌరవ అధ్యక్షులు జూటూరు పెద్ద వెంకటేశ్వర్లు, నందవరం శ్రీనివాసులు,కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

## 25వ వివాహ వార్షికోత్సవానికి హాజరైన డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 12 . పల్లె వెలుగు బుధవారం హన్మకొండ ఎన్ వి కన్వెన్షన్ హాల్లో తన అత్యంత ఆత్మీయులు, వెంకటాపూర్ తాజా మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి- అశోక్ గార్ల 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ హాజరై ఆదర్శ జంటకు శుభాకాంక్షలు తెలిపి శతమానం భవతి అని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, ములుగు జిల్లా సంయుక్త కార్యదర్శి డాక్టర్ సుధాకర్, టీం సభ్యులు కొడారి గణేష్ యాదవ్, అటికే మునీందర్, హనుమకొండ సోషల్ మీడియా టీం సభ్యులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు





## ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి ..జిల్లా కలెక్టర్ చదలవాడ

**తణుకు చీఫ్ చీఫ్ బ్యూరో మార్చి 12 పల్లె వెలుగు** ఎస్టీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాలలో ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాడ తెలిపారు. బుధవారం తణుకు మండలం వేల్పూరు లేవుట్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి, గృహ నిర్మాణాలు చేపట్టినవి ఎన్ని, చేపట్టాల్సినవి ఎన్ని, ప్రారంభించి పునాది దశలో ఉన్నవి ఎన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ఉన్నారు, వారికి చేపట్టిన గృహ నిర్మాణాలు ఏఏ దశల్లో ఉన్నాయి ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీలోని బీసీ లబ్ధిదారు నల్లి అన్నపూర్ణ, ఎస్సీ లబ్ధిదారు పంతగాని మంగ, తదితర లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక లబ్ధిని వివరించారు. పీఎంఏవై గ్రామీణ్, అర్బన్ లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు గృహ నిర్మాణాలకు అదనంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 18,340 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సిలు 12,362, ఎస్సీలు 5,593, ఎస్టీలు 385 లబ్దిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ ఇండ్లు మంజూరైన వివిధ దశలలో లో ఉన్న లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగినదన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమ్యూనిటీ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గృహ నిర్మాణ శాఖ అధికారులు కూడా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటిస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. కావున లబ్ధిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈ ఈ ఎం.శ్రీనివాస్. డిఈ కే కే డి టి ప్రసాద్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, ఉన్నారు.

## దేవాదాయ శాఖలోకి కాశీనాయన ఆశ్రమం..?



**పల్లె వెలుగు -పత్రిక ప్రతినిధి మార్చి : 12** కాశీనాయన ఆశ్రమంలో కూల్చివేతలపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. 'ఆశ్రమం అటవీ ప్రాంతంలో ఉంది. అటవీ శాఖ నిబంధనలు సంక్లిష్టంగా ఉన్నాయి. దురదృష్టవశాత్తు ఆ శాఖ అధికారులు నిర్మాణాలను కూల్చివేశారు. కాశీనాయన ఆశ్రమాన్ని దేవాదాయ శాఖలోకి తీసుకోవాలని ఆదినారాయణ రెడ్డితో పాటు ఇతర %మీూా%ల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. సీఎంతో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటాం' అని ఆనం ప్రకటించారు.

## మాజీ సర్పంచ్ ఓబుల కొండారెడ్డిని పరామర్శించిన జనసేన నేత ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి.



**శిరివెళ్ల . పల్లె వెలుగు** మండల పరిధిలోని కోటపాడు గ్రామపంచాయతీకి చెందినటువంటి మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డిని ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన నేత ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి బుధవారం పరామర్శించారు. అనారోగ్య పరిస్థితుల కారణంగా శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఓబుల కొండారెడ్డిని కోటపాడు గ్రామంలోని ఓబుల కొండారెడ్డి నివాసం వద్దకు వెళ్లి ఆరోగ్య యోగ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. కోటపాడు గ్రామానికి వస్తున్నట్లు సమాచారం అందడంతో పలువురు జనసైనికులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకుంటూ మెడిసిన్ వాడుతూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా ఓబుల కొండారెడ్డికి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తలారి బాలయ్య, పెసరాయి చాంద్ బాషా, జిల్లెల్ల విజయసింహారెడ్డి, జిల్లెల్ల జయసింహారెడ్డి, కట్టెల ఇబ్రహీం, ఆర్ నవీన్ కుమార్ రెడ్డి,, తేజనాథ్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో అన్యాయం జరిగితే సహించబోం



**కొత్తపల్లి:పల్లె వెలుగు** మండలంలో ఉన్న నామినేటెడ్ పదువుల్లో పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న వారికి కాకుండా పార్టీలు మారే వారికి కేటాయించి నిజమైన కార్యకర్తలకు అన్యాయం చేస్తే సహించమని మాజీ సింగిల్ విండో చైర్మన్ రామచంద్రా రెడ్డి, మాజీ నీటీ సంఘం చైర్మన్ చిన్న పుల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకుడు నాగశేషన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో వారు మాట్లాడారు. మండలంలో త్వరలో వచ్చే నామినేటెడ్ పోస్టులలో టీడీపీ పార్టీ అవిర్భావం నుంచి కష్ట నష్టాలకోర్చి శ్రమించిన నిజమైన కార్యకర్తలకు కాకుండా పూటకోక పార్టీ మార్చే వారి కేటాయిస్తే ఊరుకోం అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో రాష్ట్ర పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా నాయకులు ప్రవర్తిస్తున్నారని పార్టీ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్టీకోసం కష్టపడిన వారిని గుర్తించి నామినేటెడ్ పోస్టులు భర్తీచేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే పార్టీ అధిష్టానాన్నే నేరుగా ఆశ్రయిస్తామని చెప్పారు.

## డోన్ లో ఘనంగా వైసీపీ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం



**పల్లె వెలుగు మార్చి 12** వైయస్సార్సీపి పార్టీ స్థాపించి 15 ఏళ్లు అవుతుంది. డోన్ వైయస్సార్ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు వైసిపి నాయకులు జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రేప్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, నంద్యాల జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, డోన్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు, మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, నాగేంద్ర, రమణ, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏస్సీ వర్గీకరణను త్వరగా చేపట్టాలి.

### - ఎమ్మార్పీఎస్



**కొత్తపల్లి:పల్లె వెలుగు** ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనక నాగన్న, డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు విలేకర్లతో మాట్లాడారు. గత ఏడాది నవంబర్ 15 వ తేదిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ప్రభుత్వం ఎస్సీవర్గీకరణపై ఓ కమిషన్ను నియమించిందన్నారు. ఈ కమీషన్ వీలైనంత త్వరగా అధ్యయనం చేసి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మిట్ట కందాల రామకృష్ణ, జిల్లా సీనియర్ నాయకులు కొండే పోగు నాగరాజు, బుడగ జంగాల జిల్లా సీనియర్ నాయకులు సిరువాటి జమ్మన్న. మండల నాయకులు కనక మాసుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంగతాయ్ ఆడుతున్న వారు 6 మంది అరెస్ట్



**రాజుపాలెం మండలం పల్లె వెలుగు మార్చి : 12** రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామానికి చెందిన 6 మంది వ్యక్తులు టంగుటూరు గ్రామానికి దక్షిణం వైపు ఉన్న కంపచెట్ల వద్ద మంగతాయి అను జూదాం ఆడుచుండగా రాజుపాలెం ఎస్సై కత్తి వెంకటరమణ గారు వారిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 11520/- రూపాయలు సీజ్ చేయడమైనది.

## ఘనంగా వైఎస్సార్సీపీ అవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలం కేంద్రంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె. సుధాకర్రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్సీపీ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్సీపీ పార్టీ జెండాను అవిస్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఒంటరిగా పార్టీని పెట్టి ఎమ్మెల్యే స్థాయినుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగాడన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు సుపరిపాలన, సంక్షేమపథకాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కో ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్. మాజీ సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మాజివైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు నారాయణ రెడ్డి, రవీంద్రారెడ్డి, రహంతుల్లా, రమేష్ బాబు, లింగారెడ్డి, పరశురాముడు, కృష్ణుడు, నంద్యాల ఉస్మాన్, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటీ సమస్య పరిష్కరించిన సర్పంచ్ భాగ్యమ్మ నరసింహమూర్తి



**మడకశిర పల్లె వెలుగు మార్చి12:** మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల పరిధిలోని హనుమంతనపల్లి గ్రామంలో పాత బోరు బావి ఉన్నా కూడా త్రాగునీరు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న బసవన్నపల్లి సర్పంచ్ భాగ్యమ్మ నరసింహామూర్తి హుటాహుటిన పంపుసెట్టు ఏర్పాటు చేసి బీసీ కాలనీకి పైప్ లైన్ ద్వారా త్రాగునీరు సరఫరాకు చర్యలు చేపట్టి సమస్యను తీర్చడంపై హనుమంతనపల్లి బీసీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయతీ పరిధిలో ముఖ్యంగా ఎక్కడైనా త్రాగునీరు సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం

**మడకశిర పల్లె వెలుగు మార్చి 12:** మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ వసంతం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని అమరాపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిలోకనాథ్ అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఈరన్న, మండల వైస్ ఎంపీపీ కృష్ణ మూర్తి, ఎంపీటీసీలు హనుమంతరాయ, నాగభూషణ, నారాయణ గౌడ, సర్పంచులు గోవిందప్ప, సదానంద గౌడ, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీర్కేతరాయప్ప, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగించుకొని శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో జరుగు ఫీజు పోరు కార్యక్రమానికి మండల నాయకులు తరలి వెళుతున్నట్లు వారు తెలిపారు.



## శాసనమండలిలో నిరసన తెలిపిన వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీలు...

### నిరసనలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ గారు...

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు పత్రిక మార్చి : 12** ఈరోజు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల తో పాటు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతి చెల్లించాలని, మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను ఆపాలని శాసనమండలిలో ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని శాసనమండలి చైర్మన్ గారు తిరస్కరించడంతో శాసనమండలి నుండి బయటకు వచ్చి నిరసన వ్యక్తం చేసిన వైఎస్ఆర్సిపి శాసనమండలి సభ్యులు...నిరసనలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ గారు...

## సీఎం పర్యటన విస్తృత ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తణుకు చీఫ్ బ్యూరో: మార్చి 12 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో విస్తృత ఏర్పాట్లుకు పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్చి 15వ తేదీన తణుకు రానున్న సందర్భంగా హెలి ప్యాడ్, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు, జిల్లా అధికారులు సమావేశం కొరకు హాల్స్, ప్రజా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, ఉమెన్స్ కాలేజీ వద్ద కూరగాయలు మార్కెట్ ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. మార్చి 15 మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లొగన్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజ్ లో హెలిపాడ్, ఆడిటోరియం, జాస్తి సీతామహాలక్ష్మి బాలికోన్నత పాఠశాలలో పార్కింగ్ ప్రదేశం, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు ప్రజా వేదిక, స్టాల్స్ ప్రదర్శన, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఉమెన్స్ కాలేజ్ వద్ద కూరగాయలు మార్కెట్ ను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలలో అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. తణుకు పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెలిప్యాడ్, బారికేడింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, తాడేపల్లిగూడెం, నరసాపురం ఆర్డీవోలు కతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, డి.ఎస్.పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.తులసీరాధ, హెడ్మాస్టర్లు కే.పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు



# అంగరంగ వైభవోంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవ కార్యక్రమం.





**నందికొట్కూరు మార్చి 12 పల్లె వెలుగు** మండల పరిధిలో కొణిదేం గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల రథోత్సవం బుధవారం అత్యంత వైభవోంగ కనుల ,పండుగగా రమణీయంగా నిర్వహించారు. ఈ రథోత్సవం గ్రామ సర్పంచ్ కొంగర నవీన్ ఆలయ ధర్మకర్త కిరణ్ కుమార్, ఇఒ కార్తీక్ ఆధ్వర్యంలో వైభవంగా సాగింది. ఆలయ అర్చకులు సుబ్రమణ్యం కర్మ స్వామి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తజయ సూర్య, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానంద రెడ్డి విచ్చేసారు. ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు. దుశ్శాలువాలతో ఆలయ అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. రథోత్సవంలో నందికొట్కూరు మండలం నాగటూరు. బిజనేముల, పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి,పగిడ్యాల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నందికొట్కూరు అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎస్సైలు చంద్రశేఖర్, సురేష్, ముచ్చుమారి ఎస్సై శరత్ కుమార్ రెడ్డి, బందొబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఉప సర్పంచి, బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్, మాండ్రలింగారెడ్డి,భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, మండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, ఎంపిటిసి చందమాల సురేష్, సిపిఎం రాజు,ఆలయ కమిటీ సభ్యులు చిన్న పుల్లయ్య, వేణు గోపాల్,లాయర్ జాకీర్ హుస్సేన్, నిమ్మకాయల మోహన్,ప్రేమ్ లాల్ రైతు సంఘం. నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ల కొరకు మహిళలు దరఖాస్తు చేసుకోండి



**దొర్నిపాడు మార్చి12 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామాలలో నివసిస్తున్న పేద బీసీ, ఓసి మహిళలు ఉచిత కుట్టుమిషన్ల పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని దొర్నిపాడు ఎంపీడీవో సావిత్రి బుధవారం తెలిపారుఒక ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఈ పథకం ద్వారా ఎంపిక చేసిన మహిళలకు కుట్టు మిషన్ శిక్షణను ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3 వేల కుట్టు మిషన్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 20 నుండి 40 సంవత్సరాలలోపు మహిళలు మాత్రమే అర్హులని, వితంతువులు దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మరిన్ని వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీడీవో సావిత్రి కోరారు ఈ కార్యక్రమంలో కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు

## చెప్పిన మాట నిలబెట్టుకున్న నారా లోకేష్..

**పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి మార్చి : 12** జ్యోతి క్షేత్ర సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం ఆయన ఆదేశాల మేరకు రాత్రికి రాత్రే కూల్చివేసిన వసతి గృహాల పునర్నిర్మాణ చేపట్టిన పనులు ప్రారంభించిన స్థానిక నాయకులు చెప్పిన మాట నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అంటున్న స్థానిక నాయకులు.. దీంతో భక్తులు ఆలయ నిర్వాహకులు నాయకులు నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు..

## ప్రతి ఒక్కరూ సామాజిక సేవా గుణం ను అలవర్చుకోవాలి

**ఆదోని డివిజన్ ఉప విద్యాధికారి వెంకట రమణారెడ్డి.**

**ఇంటిగ్రేటెడ్ హాస్టల్ 10వ విద్యార్థులకు**

**ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు పంపిణీ**



**నందవరం పల్లె వెలుగు మార్చి 12** ప్రతి ఒక్కరూ సామాజిక సేవాగుణమును పెంపొందించుకోవాలని ఆదోని డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణారెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన నందవరం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పెన్నులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పత్రికా విలేకరిగా పనిచేస్తున్న విశ్వనాథ్ తన తండ్రి జ్ఞాపకార్థం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పెన్నులు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడ న్నారు. అదేవిధంగా సమాజంలో నివసిస్తున్న మనమందరము ఎంతో కొంత సమాజం నకు సేవ్ చేసినట్లయితే భగవంతునికి సేవ్ చేసినట్లేనని అన్నారు. మండల విద్యాధికారి రఘునాథ్ మాట్లాడుతూ పత్రిక విలేకరిగా పనిచేస్తూ ప్రజలకు ఒకవైపు సేవ చేస్తూ మరోవైపు ఈ విధమైన విద్యార్థులకు తన వంతు సహాయం అందించడం నిజంగా ఎంతో సంతోషదాయకమన్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరము ఈయన తన తండ్రి రామకృష్ణ పేరుమీద ప్రతి సంవత్సరము ఏదోరకంగా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు జరుగుతుందన్నారు. అనంతరం దాత విశ్వనాథ్ మాట్లాడుతూ నేను చేసే ఈ సేవ గుడిలో మెల్లని ఇది చాలా చిన్న సహాయమని ఆ భగవంతుడు నాకు ఇచ్చిన దానిలో కొంత సహాయం చేశానని ఇందులో నా గొప్పతనం ఏమి లేదన్నారు. నేను విద్యార్థులకు అందించిన ఈ ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకొని మంచి ఫలితాలు అందించినట్లయితే నాకు చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణారెడ్డి, మండల విద్యాధికారి రఘునాథ్, సిఆర్ఎంటి ఉరుకుంద, ఇంటిగ్రెటెడ్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి క్రాంతి కుమార్, పత్రికా విలేకరులు భీమశేఖర్ , కుమార్, నాగేష్, భీమన్న, ట్యూటర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 12** ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై. రుద్రగౌడ్ ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారి అధ్యక్షతన పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పార్టీ కార్యాలయం వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ వెయ్యడం జరిగింది. అనంతరం వైయస్ఆర్ కూడలిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ సేవల్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని , పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ, ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై. రుద్రగౌడ్ మీడియాతో మాట్లాడుతూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన వెనుక ఉన్న ప్రజా సంక్షేమ లక్ష్యాలను, పార్టీ ప్రస్థానాన్ని వివరించారు. “వైయస్ జగన్ గారు నవరత్నాల రూపంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారు. సామాజిక న్యాయాన్ని నెలకొల్పుతూ, అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా ప్రభుత్వాన్ని నడిపించారు” అని ఆయన పేర్కొన్నారు. 2011లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపన రోజు నుంచే ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని ప్రజలకు అండగా నిలుస్తూ పోరాటం చేస్తోంది. రాజకీయ ఒత్తిళ్లను తట్టుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతూ, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడటమే పార్టీ ప్రధాన లక్ష్యం 2019లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 151 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి భూకంప విజయాన్ని నమోదు చేసింది. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ప్రతి వర్గానికి ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధిని సాధించారు. అమ్మ ఒడి %–% విద్యను ప్రోత్సహించేందుకు తల్లులకు రూ. 15,000 ఆర్థిక సహాయం ఆరోగ్య శ్రీ %–% పేదలకు మెరుగైన వైద్యం కోసం రూ. 5 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు రైతు భరోసా %–% రైతులకు ఏడాదికి రూ. 13,500 ఆర్థిక సహాయం చేయూత %–% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆర్థిక అభివృద్ధికి నేరుగా డబ్బులు జమ వైఎస్సార్ ఆసరా %–% మహిళా సంఘాలకు రుణాల మాఫీ ద్వారా ఆర్థిక స్వావలంబన వైఎస్సార్ హౌసింగ్ %–% గృహ నిర్మాణం ద్వారా లక్షల కుటుంబాలకు ఇల్లు నాడు-నేడు %–% ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక వైఎస్సార్ పింఛన్ కానుక వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నెల నెలా ఆర్థిక సహాయం వైఎస్సార్ కాపు నేస్తం %–% కాపు వర్గానికి ఆర్థికంగా చేయూత సున్నా వడ్డీ రుణాలు మహిళలకు, రైతులకు, చిన్న వ్యాపారస్తులకు సున్నా వడ్డీ రుణాల ద్వారా ఆర్థిక ప్రోత్సాహం వైఎస్సార్ వసతి దీవెన %–% కళాశాల విద్యార్థులకు హాస్టల్ ఫీజు భర్తీ వైఎస్సార్ విద్యా దీవెన %–% విద్యార్థుల చదువుకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ జగనన్న గోరుముద్ద %–% ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పోషకాహారం అందించే పథకం జగనన్న వసతి దీవెన %–% పేద విద్యార్థులకు వసతి సౌకర్యాల కోసం ఆర్థిక సహాయం. ఈ పథకాలన్నీ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకువచ్చాయి. ప్రతి ఒక్క వర్గానికి సహాయంగా నిలిచిన వైయస్ జగన్ ప్రభుత్వం, పేద ప్రజలకు స్వాభిమానం, ఆత్మగౌరవాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ /మండల/పట్టణ/గ్రామ అనుభంద విభాగాల కమిటీ సభ్యులు,మునిసిపల్ వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,ఇంచార్జులు,మండల కన్వీనర్లు,సర్పంచులు,ఎంపీటీసీ లు,నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో భక్తుల సందడి..

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 12 పల్లె వెలుగు** ములుగు జిల్లా -తాడ్వాయి మేడారం వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడంతో బుధవారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు వేలాదిగా దూర ప్రాంతాల నుండి భక్తులు తల్లుల దర్శనానికి పిల్లా పాపలతో తరలివచ్చారు. తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గఢ్ మహారాష్ట్రా నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెలకు చేరుకొని పూలు,కుంకుమ, బంగారం, కొత్త బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు.వేలాది మంది భక్తుల రాకతో ఆదివారం నాడు మేడారం పరిసరాలు భక్తులతో జనసంద్రంగా మారాయి.



## తండ్రి మరణం పుట్టెడు దుఃఖములోనూ పరీక్షకు హాజరైన విద్యార్థి



**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి 12 పల్లె వెలుగు** తండ్రిని కోల్పోయి దుఃఖంలోనూ ఇంటర్మీడియట్ విద్యార్థిని పరీక్షకు హాజరయ్యారు ఆళ్లగడ్డలో బుధవారం వైపిపిఎం కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని లక్ష్మీదేవి తండ్రి నాగేశ్వరరావు రాత్రి మరణించారు. అయినప్పటికీ యువతి బాధను దిగమింగుకొని పరీక్షకు హాజరయ్యారు తండ్రి ఆశయం నెరవేర్చందుకై పరీక్షలకు హాజరవుతున్నానని ఆ విద్యార్థిని తెలిపారు. వైపిపిఎం కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి విద్యార్థి లక్ష్మీదేవికి ఓదార్చి ధైర్యం చెప్పి ప్రోత్సహించి తండ్రి ఆశయాన్ని నెరవేర్చే తనయురాలుగా అప్పుడే మీతండ్రి ఆత్మ శాంతిస్తుందని మీ పై పెట్టుకున్న ఆశయాలు తీర్చినట్లు అవుతుందని ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి చెప్పారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డిని కళాశాల అధ్యాపకులు పలువురు ప్రశంసించారు.

## పుట్టాలమ్మ క్షేత్రం లో సూర్యప్రభ వాహనంపై లక్ష్మీనరసింహస్వామి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి12, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం ఆర్. కృష్ణాపురం గ్రామ సమీపంలో శ్రీ రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులను అనుగ్రహించారు. అలాగే చక్ర పెరుమాళ్ళ ఉత్సవం జరిగింది. రాత్రి చంద్రప్రభ వాహనంపై నరసింహస్వామిని ఆశీనులను చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈవో సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవ కాలంలో ఆళ్లగడ్డ కు చెందిన గుండా మనోహర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆర్ కృష్ణాపురం పెద్దలు, ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కొల్లాపూర్ దమ్మ దేవి మండల పూజా కార్యక్రమం



**మడకశిర పల్లె వెలుగు మార్చి 12:** మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల పరిధిలోని గౌడనకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు డీలర్ నాగరాజు ఆహ్వానం మేరకు అమరాపురం మండలం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తన కుటుంబ సభ్యులు అయిన పిడి నర్సయ్య హాజరైనారు. అనంతరం కొల్లాపూర్వమ్మ దేవి కి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు ఈ కార్యక్రమంలో జై కుమార్, వీరాపురం చెన్నప్ప, మంతేష్, ఉదుగురు దేవరాజు, మల్లేష్ వర్మ, ముదిరాజ్, నవీన్ ప్రింటింగ్ ప్రెస్, తదితర మాదిగ సోదరులు, కుటుంబ సభ్యుల పాల్గొనడం జరిగింది.

## ఢిల్లీలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కి తప్పిన పెను ప్రమాదం

### లోక్‌సభ సమావేశానికి హాజరై తిరిగి వెళుతుండగా కేంద్ర మంత్రి ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టిన మరో కారు




**ఢిల్లీ చీఫ్ బ్యూరో మార్చి 12 పల్లె వెలుగు** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ సమావేశానికి హాజరైన అనంతరం భారీ పరిశ్రమలు, ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యాలయానికి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వెళ్తుండగా విజయ్ చౌక్ వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న మరో కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాస వర్మ కాలికి తీవ్ర గాయమైంది. కేంద్ర మంత్రి కార్యాలయంలో వైద్య బృందం శ్రీనివాస వర్మ కు ప్రత్యేక చికిత్స అందించారు. కాలికి బలమైన గాయం కావడం వల్ల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. అయితే నరసాపురం పార్లమెంట్ పరిధిలో గురువారం పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పాల్గొనవలసి ఉండటంతో ఢిల్లీ నుంచి భీమవరం కి ఆయన బయలుదేరారు.

## భూమా నాగిరెడ్డి ఆశయ సాధనకు కృషి: టిడిపి నాయకులు



**శిరివెళ్ళ: పల్లె వెలుగు** బీలిసిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి8వ వర్ధంతి సందర్భంగా యర్రగుంట్ల తెదేపా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి భౌతికంగా తమ మధ్య లేకున్నా ఆయన సేవలు ఎప్పటికీ మనసుల్లో నిలిచి ఉంటాయన్నారు. భూమా బాటలోనే ఆశయాలు నెరవేర్చడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి, ఎద్దుర్ల నాగేశ్వరరావు, కమతం బాలగుర్రెడ్డి, సత్తార్ నాగిరెడ్డి, సద్దాం హుస్సేన్, మండ్ల హుస్సేనప్ప, రంజిత్ రెడ్డి, లింగమయ్య, ఓబులేసు, తెదేపా నాయకులు, భూమా అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# రాయల్పాడు సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి

**ప్రమాదంలో 40 మందికి తీవ్ర గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం**

**మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులకు చికిత్స**

**ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, చీఫ్ బ్యూరో మార్చి 12 పల్లె వెలుగు
అన్నమయ్య జిల్లా రాయల్పాడు సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదానికి గురైన క్షతగాత్రులకు మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందజేయడం జరుగుతుంది.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారులి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించార జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రయివేటు బస్సు ప్రమాదాలు అరికట్టే విధంగా రవాణా భద్రత చర్యలు పటిష్ఠం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# ఎస్.ఎస్.సి పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు..







## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, కలెక్టర్ల కానవరెన్స్ ,స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర, జిల్లాల వృద్ధి, పీ4 సర్వే, ప్రజాస్పందనలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్**

వైయస్సార్ జిల్లా చీఫ్ బ్యూరో , మార్చి 12పల్లె వెలుగు
ఈనెల 17వ తేదీ నుండి మార్చి 31 తేదీ వరకు జరుగనున్న పదవ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం అమరావతి నుండి...పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, కలెక్టర్ కానవరెన్స్ ,స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ అధికారులు, విద్యా శాఖాధికారులు, సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... పదవ పరీక్షలకు సంబంధించి సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 619275 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. మొత్తం 3450 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పరీక్షా కేంద్రాలలోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేధించినట్లు స్పష్టం చేశారు. పరీక్షా ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని తెలిపారు. పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్ లు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.పదవ పరీక్షల కోసం రాష్ట్ర స్థాయిలో 0866297454 నెం తో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర దివస్ ఏర్పాట్లపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.పీ 4 సర్వే ప్రోగ్రెస్ పై కలెక్టర్లకు అడిగి తెలుకున్నారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... పదవ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు,ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్నెట్, జెరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు,ఇతర ఉన్నతాధికారులతో సహా ఏ ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలపై ప్రజాఅభిప్రాయాలను చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు ఇతర జిల్లా అధికారులతో కలిసి (ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం) పి4 పోస్టల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అజరతయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారిని రాజ్యలక్ష్మి, డీఈవో శంషుద్దీన్,జడ్పీ సీఈఓ ఓబులమ్మా, డి.ఆర్.డి.ఎ పిడి ఆనంద్ నాయక్,మెప్మా పిడి కిరణ్ కుమార్ అధికారులు పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,తదితర అధికారులు, పాల్గొన్నారు.

# వైసీపీ ఉనికి కోసమే యువత పోరు ముద్దం నాగ నవీన్

నంద్యాల ప్రతినిధి. మార్చి 12.పల్లె వెలుగు రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధికారం కోల్పోవడంతో వైసిపి ఎక్కడ ఉనికి కూలిపోతుందో అని కేవలం ఉనికి కోసమే యువత పోరు చేపట్టడం జరిగిందని యూనివర్సల్ స్టూడెంట్ యూత్ యూనియన్ (యు.ఎస్.వై.యు) నంద్యాల , కర్నూలు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ముద్దం నాగ నవీన్ మండిపడ్డారు.బుధవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముద్దం నాగ నవీన్ మాట్లాడుతూ.. యువత జీవితాలను నాశనం చేయాలని జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాడని. తన హయాంలో నిరుద్యోగ శాతం పెంచి ఇప్పుడు ఫీజు పోరు చేస్తున్నదన్నారు . వైసీపీ ఉనికి కోసమే ఫీజు పోరు అంటూ అసెంబ్లీకి వెళ్లకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగశాతం పెరగడానికి కారకులైనవారే ఫీజు పోరు అంటూ బయటికి రావడం హాస్యాస్పదమన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన జగన్ మాట తప్పి.. మడమ తిప్పాడని. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్స్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం అన్నారు . జగన్ రెడ్డి ఫీజు రీయంబర్స్ మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి లోకేష్ చొరవ తీసుకొని రూ.800 కోట్లు ఫీజు రీయంబర్స్ బకాయిలు చెల్లించారని అలాగే రూ. 352 కోట్లు చిన్న పిల్లలకు అందించే చిక్కీల బకాయిలు చెల్లించారన్నారు . జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక విద్యార్థులు సతమతమయ్యారని . కేంద్రం ప్రకటించే పిరియాడిక్ లేబర్ ఫోరం జగన్ హయాంలో నిరుద్యోగం 24 శాతానికి పెరిగిందని చెప్పారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో చాలామంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకున్నారని. నేడు మరోసారి యువతను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. పరీక్షల సమయంలో ధర్నాలు అంటూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నాడని . విద్యార్థులపై జగన్ రెడ్డి కపట ప్రేమ ఒలకబోస్తున్నారన్నారు. పరిశ్రమల కోసం లోకేష్ కాలికి బలపం కట్టుకొని దేశ విదేశాల్లో తిరిగారని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో, టీచర్స్ ఎన్నికలు పూర్తి స్థాయి మెజార్టీతో గెలిపించామన్నారు .



యువత ఇక జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

నంద్యాల ప్రతినిధి. మార్చి 12. పల్లె వెలుగు ): నంద్యాలరామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో నష ముక్తు భారత్ అభియాన్ డ్రగ్స్ వినియోగము దుష్పరిణామాలు అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. కళాశాలలోని ఎంపిక చేసిన 50 మంది విద్యార్థులకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ అధ్యక్షులు ఉమారాజ్ మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ వినియోగం లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాని యువత బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించే ఇలాంటి వ్యసనాలు పట్ల విద్యార్థులు అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని క్షణికమైన ఉద్రేకములో మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని లిక్కర్ తీసుకోవడం ఫ్యాషన్ కాదని పార్టీ కల్చర్ బర్డే ఫంక్షన్ లు అని యువత మద్యపానం సేవించి డ్రైవింగ్ చేస్తున్నారని దీనివల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి విద్యార్థులు మరణిస్తున్నారని అన్నారు. భారతదేశం నుండి అలాగే మన ఆంధ్ర దేశం నుండి గంజాయి వంటి మత్తు పదార్థాలను దేశం నుండి సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని దీనికి విద్యార్థుల సహకారం అవసరమని అన్నారు.విద్యార్థులు తెలిసి కూడా వాటి జోలికి వెళ్తున్నారు ఒక్కసారి గంజాయి హెరాయిన్ బ్రౌన్ షుగర్ మత్తు ఇంజక్షన్




జోలికి వెళ్తే మళ్లీ వాటిని వదిలించుకోవడం చాలా కష్టం మీపైన తల్లిదండ్రులు ఎంతో నమ్మకం పెట్టుకుని కాలేజీలకు పంపిస్తూ ఉన్నారు బాగా చదువుకుని మీ కుటుంబానికి మంచి పేరు తీసుకుని రావడానికి మీరు ప్రయత్నం చేయాలి దానికి సత్ప్రవర్తన క్రమశిక్షణ చాలా అవసరం. అన్నింటికంటే ముఖ్యము వీటి పైన అవగాహన కలిగి ఉండాలి.

కళాశాల ప్రిన్సిపాల్ కేబీవి సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో చదువుకునే సమయంలోనే సరదాగా స్నేహితులతో కలిసి ధూమపానము వంటివి అలవర్చుకుంటారని ఇవి అనారోగ్యాన్ని కలిగించే విషయాలని క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా కలిగిస్తాయని కాబట్టి ధూమపానము పాన్ పరాగలు గంజాయి డ్రగ్స్ వంటి జోలికి వెళ్లకుండా చాలా జాగ్రత్తగా ఉండాలని. వీటి వలన ఇల్లు ఒళ్ళు గుళ్ళ అవుతాయని అన్నారు. శారీరక మానసిక ఇబ్బందులను ఎన్నో ఎదుర్కొంటారు. సమాజంలో గౌరవాన్ని కోల్పోతారు. అపరిశుభ్రమైన అనారోగ్యకరమైన అలవాట్లను వదిలేసి క్రమశిక్షణతో వృద్ధిలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అనేక విషయాలను వివరించారు. ఈ కార్యక్రమం ఎన్జీవోస్ సంస్థ అయిన సబ్ స్టెయిన్ అబ్యుజ్ ప్రివెన్షన్ మరియు లైఫ్ స్కిల్స్ వారి ఆధ్వర్యంలో జరిగింది. వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఎబిలిటీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి రైస్ ఫాతిమా మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సులు ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతున్నామని అలాగే ఈరోజు కర్నూలు నుంచి వచ్చామని రామకృష్ణ డిగ్రీ కళాశాల లోని దాదాపు 50 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని ఒకరోజు ట్రైనింగ్ క్లాస్ గా ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ పైన అవగాహన కలిగి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో మీరందరూ భాగస్వాములు కావాలని ఇలాంటి కార్యక్రమాలు వల్ల మంచి చైతన్యం కలిగి క్రమశిక్షణతో నడుచుకోవాలని విద్యార్థి దశను చక్కగా చదువుకుంటూ ఉన్నతమైన పౌరులుగా ఎదగడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అడిగి న అనేక సందేహాలకు నిర్వాహకులు సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ అబిలిటీ సూపర్డెంట్ సాల్మన్ రాజ్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# కుప్పం ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ కిడ్నీ దినోత్సవ సంబరాలు



చీఫ్ బ్యూరో కుప్పం పల్లె వెలుగు మార్చి 12 : చిత్తూరు జిల్లా కుప్పం మండలంలోని ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కుప్పం ప్రభుత్వాసుపత్రిలో అపోలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కడా పిడి వికాస్ మాట్లాడుతూ శరీరంలో కిడ్నీ వ్యవస్థ చాల ముఖ్యమైనదని వాటిని కాపాడుకోవాలని, మధుమేహం, అధిక రక్తపోటు కిడ్నీ సమస్యలకు ముఖ్య కారణమని తెలిపారు. అవి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడా పి. డి. వికాస్ మర్మత్ , డా.బి. ఆర్. సురేష్ బాబు , టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ, కుప్పం మెడికల్ సూపరిండెంట్ విజయ్ కుమారి , డా. ప్రభాకర్ , లైన్స్ క్లబ్ అడ్వైజర్ డా. మహేష్, అపోలో డయాలసిస్ సెంటర్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, కుప్పం నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. .



# ఘనంగా వైసిపి పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం



ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 12 పల్లె వెలుగు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా బుధవారం ఆళ్లగడ్డలోని స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దివంగత నేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి వైకాపా జెండాను మాజీఎమ్మెల్యే గంగుల బిజ%శీ%ద్ర రెడ్డి వైకాపా సీనియర్ నాయకులు భూమా కిషోర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఎంపీపీలు అమర్నాథ్ రెడ్డి వీరభద్రుడు పట్టణ కౌన్సిలర్లు సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రబి లో సాగుచేసిన పంట నమోదు తుది జాబితా విడుదల

## రైతులు తమ పంట నమోదు వివరాలు సరిచూసుకోండి



రుద్రవరం ప్రతినిధి మార్చి 12 పల్లె వెలుగు బుధవారం నాడు రుద్రవరం మండలం ఎల్లావత్తుల మరియు కోటకొండ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని జి.సుమతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని 16 రైతు సేవ కేంద్రాలలో రబీలో సాగు చేసిన పంట నమోదు తుది జాబితా ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలోని రైతులు తమ పంట నమోదు వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని తెలిపారు అందులో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 19 తారీకు లోపల రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా సవరించుకోవాలని సూచించారు. అదేవిధంగా సొంత పొలం కలిగిన ప్రతి ఒక రైతు విశిష్ట సంఖ్య కొరకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు రైతు సేవ కేంద్రాల సిబ్బంది రేష్మ, శివకృష్ణ, రేవతి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే..ఉత్తమ ఫలితాలు



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 12 పల్లె వెలుగు లక్ష్యంపై స్పష్టత.. అందుకు అవసరమైన ప్రణాళిక.. పట్టుదల ఉంటే ఈ రంగంలోనైనా విజయం సాధించవచ్చు. అదే స్పూర్తిగా విద్యార్థులు సాధన చేయాల్సిందిగా ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. పరీక్షల సమయంలోనే కాకుండా తరగతుల ప్రారంభం నుంచి ఒక ప్రణాళికతో చదువుకోవాలని అప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని చెబుతున్నారు. ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడిని తట్టుకునేలా తయారు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఈ మేరకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను తీరుస్తూన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో మండలంలోని కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బాలురు 19 మంది, బాలికలు 10 మంది, మొత్తం 29 మంది విద్యార్థులు ఈ సంవత్సరం గతేడా నీ కంటే మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 10/10 జిపిఏ తో, 100% ఉత్తీర్ణత సాధించి జిల్లా లోనే కాటాపూర్ హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలవాలని, ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ విద్య సంవత్సరం మండల్ లో నే కాకుండా, జిల్లాలోని టాపర్ గా కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నిలవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ గత కొన్ని సంవత్సరాలుగా మంచి ఫలితాలు సాధిస్తున్నాం. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల, జిల్లా టాపర్ గా నిలవడం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నాం. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం.

